జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 7 సంచిక 294 | హైదరాబాద్, జనవరి 03 బుధవారం 2024 | 8 పేజీలు | వెల : 5.00


# మా ప్రధాన ఎజెండా అనగారిన వర్గాలకు..
# రాజ్యాధికారమే

## ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు

### నిస్వార్థ, పారదర్శక రాజకీయాలను మా పార్టీ ఆవలంభిస్తుంది
### పేదలకు సంక్షేమం ఫలాలు దక్కాలి.. రాష్ట్రం అభివృద్ధి చెందాలి
### రాష్ట్రంలో గుడిసె అనేదే లేని గ్రామం నా కల
### దీనిని మా పార్టీ సాకారం చేస్తుంది

హైదరాబాద్ ( ప్రజాపాలన ప్రతినిధి ) : ప్రజల్లో ఆర్థిక అసమానతలు తొలగించడం కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలు చేయాలి,, అదేవిధంగా దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచడం కోసం అభివృద్ధి పథకాలను అమలు చేయాలి. నేడు చేపట్టిన అభివృద్ధి పనులు భావితరాలకు ఆర్థిక వనరులుగా ఉపయోగపడాలి. బీసీ ని ముఖ్యమంత్రిని చేసి, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం లక్ష్యంతో ఆల్ తెలుగు ప్రజాపార్టీ ముందుకు వెళ్ళుతుంది అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు పేర్కొన్నారు. మంగళవారం ప్రజాపాలన ప్రతినిధి తో మాట్లాడారు. అందులో కొన్ని ముఖ్యాంశాలు ....

1. విలేకరి ప్రశ్న : **నేటి పాలిటిక్స్ లో పాదయాత్ర చేయడం జనాల్లోకి వెళ్లడం సర్వసాధారణమైంది. మీరు అలాంటి ఆలోచన ఏమైనా చేస్తున్నారా...?**



డాక్టర్ కటికల శివ భాగ్యారావు : పేదల బాధలు తెలుసు, రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అవగాహన ఉంది. వాటిని తెలుసుకోవడం కోసం నేను ప్రత్యేకంగా పాదయాత్ర చేయవలసిన అవసరం లేదు. తెలుగుదేశం, జనసేన, వైయస్సార్సీపి పార్టీల నాయకులు గోల్డ్ స్పూన్ ఫీడింగ్ తో పుట్టిన వాళ్ళు వారికి ప్రజా సమస్యలు తెలియవు కాబట్టి పాదయాత్రలు చేశారు. కానీ పాదయాత్ర ద్వారా ప్రజల యొక్క ఇబ్బందులు తెలుసుకుని వారు ఏం చేశారు. ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్టు ప్రజా సమస్యలు అలాగే ఉన్నాయి. నా పరిస్థితి అది కాదు. నేను సమస్యల లో నుంచే పుట్టాను. కడు పేదవాడు అవస్థ ఎలా ఉంటుందో నాకు తెలుసు . ఎటువంటి ఇబ్బందులు పడతారో తెలుసు. వాళ్ల ఆర్థిక స్థితిగతులను ఎరిగినవాడిని. నేను ఇచ్చినటువంటి తొమ్మిది ప్రగతి వరాలు 12 గ్యారంటీలతో ప్రజలు మమ్మల్ని ఆదరిస్తారని పూర్తి విశ్వాసం ఉంది ఇప్పటికే మా కేడర్ గ్రామ గ్రామాన బలోపేతమై ఉంది

**2. విలేకరి ప్రశ్న : మీరు ప్రజల కోసం ఏమైనా సేవా కార్యక్రమాలు చేశారా?**

డాక్టర్ కటికల శివ భాగ్యారావు : నేను విద్యార్థి దశ నుంచి కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూడా స్నేహ క్లబ్ అనే సంస్థను స్థాపించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం ఈ స్నేహ క్లబ్ ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ కావచ్చు లేదా వారికి స్కూల్ యూనిఫామ్స్ అలాగే వారి ఉన్నతి చదువుల కోసం చాలా కార్యక్రమాలు చేపట్టాం గ్రామాలలో మహిళలకు మైక్రోఫైనాన్స్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాం.. మా తల్లి గారి పేరు మీద కటికల కాంతమ్మ మెమోరియల్ స్కూల్ స్థాపించి దాని ద్వారా కూడా పేద విద్యార్థులకు విద్యనందిస్తూ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సకాలిస్తూ వారి ఉన్నత విద్యకు దోహదపడుతున్నాం ఈ జగన్మోహన్ రెడ్డి గాని అలాగే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గాని ఈ జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ గానీ ఎటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం ఛరిష్మాని అడ్డం పెట్టుకుని ఒకళ్ళు తండ్రి పొజిషన్ ని అడ్డం పెట్టుకొని మరొకరు ఒకరు స్థాపించిన పార్టీని లాక్కుని ఇంకొకరు దొడ్డి దారిన వచ్చి రాజకీయాల పేరిట వ్యాపారాలు చేస్తున్నారు ఆస్తులు కూడగట్టుకుంటున్నారు నేను అలా కాదు ఈ సమస్యల్లోనే పుట్టి పేదోడి ఆకలి రుచి తెలిసిన వాడిని అందుకే పేదవాడికి ఏమి కావాలో అది చేయడానికి నేను పార్టీ పెట్టాను తప్ప ఈ ప్రజలను దోచుకుని ఆస్తులు కూడగట్టాలని కాదు

(మిగతా 2లో..)

# తెలంగాణలో ధర్నా విరమించిన పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల ఓనర్స్..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టాన్ని నిరసిస్తూ తెలంగాణలో పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్లు చేపట్టిన ధర్నాను ఎట్టకేలకు విరమించారు. దీంతో ట్యాంకర్లు రోజులాగే నడించేందుకు మార్గం సుగమమైంది. ధర్నాకు పిలుపునివ్వడంతో పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించాయి. దీంతో వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. కాగా, కేంద్రం పెట్రోల్, డీజిల్ రేట్లను కేంద్రం తగ్గిస్తుందనే ఊహాగానాలతో బంకు ఓనర్స్ మాత్రం ఫుల్ స్టాక్ చేయిందుకోకపోవడంతో.. చాలాచోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో బంకుల ఎదుట జనాలు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

# ఐదు సెక్టార్ లలో మెట్రో విస్తరణ

## రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ : మెట్రో రైలుపై కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఐదు సెక్టార్ లలో మెట్రో అభివృద్ధికి ప్లాన్ చేస్తుంది సర్కార్. ఈ క్రమంలో మెట్రో రైలు విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న మార్గాలు, కొత్త ప్రణాళికలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మెట్రో రైలు పొడిగింపుపై సీఎం రేవంత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. మెట్రో ఫేజ్–2 ప్రతిపాదనలపై త్వరగా డీపీఆర్, ట్రాఫిక్ స్టడీస్ పూర్తి చేయాలని ఆదేశించారు. మియాపూర్ నుంచి పటాన్ చెరు(14 కి.మీ), రాయదుర్గం స్టేషన్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్(12 కి. మీ), ఎంజీబీఎస్ నుంచి ఎయిర్‌పోర్టు (23 కి.మీ), ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్( 8 కి.మీ) మార్గాల్లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాయదుర్గం–ఎయిర్‌పోర్టు మెట్రో ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టాలని స్పష్టం చేశారు. పాతబస్తీలోని దారుషిఫా జంక్షన్ నుంచి శాలిబండ వరకు, దారుషిఫా నుంచి ఫలక్‌నుమా వరకు 100 ఫీట్ల రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు వైండింగ్ కోసం స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు, అభ్యంతరాలు తీసుకోవాలని తెలిపారు. ఈ మార్గంలో 103 మతపరమైన ప్రార్థనా మందిరాలు, హెరిటేజ్ భవనాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకొని సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.

మెట్రో ఫేజ్–3లో భాగంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి షామీర్‌పేట వరకు విస్తరించాలని సీఎం తెలిపారు. శ్రీశైలం హైవేపై ఎయిర్‌పోర్ట్ ప్రాంతం నుంచి కందుకూరు వరకు మెట్రో రైలు కనెక్టివిటీని ప్లాన్ చేయాలన్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి కండ్లకోయ/మేడ్చల్ వరకు మెట్రో విస్తరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తారామతిపేట నుంచి నాగోల్, ఎంజీబీఎస్(40 కి.మీ) మీదుగా నార్సింగి వరకు మూసీ రివర్ ఫ్రంట్ ఈస్ట్–వెస్ట్ కారిడార్‌లో మెట్రో రైలు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రణాళికలను సమగ్ర పద్ధతిలో త్వరగా సిద్ధం చేసి, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి లేఖ రాసేందుకు రూపొందించాలని తెలిపారు.

# భూకంపం వల్ల 48 మంది మృతి



టోక్యో : సోమవారం ప్రపంచమంతా న్యూఇయర్ వేడుకలు జరుగుతుంటే.. ఒక్క జపాన్‌లో మాత్రం విషాదం చోటుచేసుకుంది. కొత్త ఏడాది ప్రారంభం రోజునే 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. గంటల వ్యవధిలోనే తీవ్రస్థాయిలో భూప్రకంపనలు సంభవించడంతో వేలాది ఇళ్లు, ప్రధాన రహదారుల ధ్వంసమయ్యాయి. ఇక ఈ భూకంపం వల్ల 48 మంది మృతి చెందారని స్థానిక అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. కాగా, విపత్తు అధికారులతో సమావేశం అనంతరం జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిడా మాట్లాడుతూ.. 'భూకంపం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో భవనాలు కూలిపోయాయి. విపత్తు వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేశాము. విపత్తు బాధితులను రక్షించడానికి మేము అన్ని చర్యలు తీసుకుంటున్నాము.' అని ఆయన అన్నారు. ఇక ఈ భూకంపం వల్ల వాజిమాలో ఏడు అంతస్తుల భవనం కూలిపోయినట్లు ఏరియల్ న్యూస్ ఫుటేజ్ చూపించింది. సహాయక చర్యలు మంగళవారం కూడా కొనసాగుతున్నాయని వాజిమా అగ్నిమాపక అధికారి తెలిపారు.

# జనసేనతో కటీఫ్..!


## కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..



తెలంగాణలో కాంగ్రెస్‌ది తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం అంటూ.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వం దమ్ముంటే కేసీఆర్ అవినీతిపై సీబీఐకి లేఖ రాయాలని సూచించారు. కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని చెప్పారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. కేసీఆర్‌ను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతోందంటూ ఆరోపించారు. న్యాయ విచారణ పేరుతో కేసీఆర్‌కు మేలు చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్‌ది తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వమని.. రేవంత్ ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ లేదంటూ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకే బీఆర్ఎస్‌తో అవగాహన చేసుకుందని చెప్పారు. అవినీతి, కుటుంబపాలన వల్లే.. ఎన్నికల్లో కేసీఆర్‌ను ప్రజలు ఓడించారంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న అవినీతిపై అనేక సార్లు ప్రస్తావించిన ఆ పార్టీ నేతలు ఇప్పుడు పట్టించుకోవడం లేదని కిషన్ రెడ్డి వివరించారు. ప్రస్తుత ముఖ్యముంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు మాట్లాడిన అంశాలను ఎందుకు అమలు చేయడం లేదంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి ప్రాజెక్టులు, స్కాంలపై దర్యాప్తు చేస్తామని చెప్పారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.

**ఆ వార్తలు బేస్ లెస్..**

మీడియా సమావేశం అనంతరం కిషన్ రెడ్డి.. చిట్ చాట్ గా మాట్లాడారు. ఈ నెల 7,8 తేదీల్లో బీజేపీ నేతల సమావేశం ఉంటుందన్నారు. కొత్త ఎన్నికల కమిటీ ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. సిట్టింగ్ ఎంపీలకు సీటు గ్యారంటీ అని ఎక్కడా చర్చ జరగలేదన్నారు. సిట్టింగ్ ఎంపీలకు సీటు గ్యారంటీ అనే వార్తలు బేస్ లెస్ అంటూ పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసే అంశం చర్చకు రాలేదని.. ఆయన మాదిగ రిజర్వేషన్ల కోసం పనిచేస్తున్నారని.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు తెలిపారన్నారు. ఎల్పీ నేత ప్రకటన అమిత్ షా వచ్చిన రోజే ప్రకటించాల్సిందని.. ఆ రోజు అమిత్ షా ఆలస్యంగా రావడంతో ఆగిపోయిందన్నారు. ఢిల్లీ నుంచి వచ్చే పరిశీలకులు ఎల్పీ నేతపై ప్రకటన చేస్తారన్నారు.




| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

## ప్రజా పాలన ద్వారా ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 2 (ప్రజా పాలన, ప్రతినిధి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలం రోల్లపాడు గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా సంక్షేమ ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారీగా పూర్తిస్థాయి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 6 వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి కౌంటర్లలో అందించాలని, దరఖాస్తు దారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, జనవరి 02, ( ప్రజా పాలన ) : 2024 నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డిలను కార్పొరేటర్లు, కమిషనర్,ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది,సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు,విలేఖరులు ఇతర ముఖ్యులు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సమిష్టిగా పనిచేసి జిల్లాలో అభివృద్ధి చేద్దాం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



అసిఫాబాద్ జిల్లా జనవరి 2 (ప్రజా పాలన,ప్రతినిధి) : జిల్లా అధికార యాత్ర అందరం సమిష్టిగా పనిచేసి జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అంకితభావంతో సమిష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కదం సురేష్, ఏ. డి. సోమేశ్వర్, డి ఎస్ ఓ తారామణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఆసిఫాబాద్ సబ్ జైలర్ ప్రేమ్ కుమార్, వసతి గృహాల సంక్షేమాధికారులు, టి ఎన్ జి ఓస్ అధ్యక్ష కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**వృద్ధాశ్రమ నిర్వాహకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు**

వేటపాలెం, జనవరి 02, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వారు నిరంతరం నిర్వహిస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని,సామాజిక సేవా దృక్పథం కలిగిన అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్ కుమార్తె జన్మదిన సందర్భంగా, వృద్ధాశ్రమంలో వేడుకలు, అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, వృద్ధాశ్రమ నిర్వాహకులు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రంమల్లేశ్వరరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ కుమార్తె యశశ్రీ కుసుమవల్లి పుట్టినరోజు సందర్భంగా, వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయతీ పరిధిలోని, నీలకంఠపురం అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పండ్లు, స్వీట్స్, పంపిణీ చేసి, అన్నదానం చేశారు. యశశ్రీ కుసుమవల్లి అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని, రోటరీ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, డి.వి.సురేష్, సత్రం మల్లేశ్వరరావు, లేళ్ల విశ్వేశ్వరరావు తదితరులు, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## మా ప్రధాన ఎజెండా అనగారిన

# వర్గాలకు.. రాజ్యాధికారమే

(మొదటి పేజీ తరువాయి)

3.విలేకరి ప్రశ్న : **ఇప్పుడున్న ప్రభుత్వాలు కూడా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు విరివిగా అందిస్తున్నాయి. మీరు కొత్తగా సంక్షేమ పథకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందంటారా?**

డాక్టర్ కటికల శివ భాగ్యారావు : ఇప్పుడు ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అట్టడుగున ఉన్నటువంటి పేదవాడికి చేరడం లేదనేది నా భావన, అలా వెళ్ళినట్లయితే ఈ 75 సంవత్సరాల నుంచి సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూనే వస్తున్నారు మరి పేదవాడు పేదవాడు గానే ఉన్నాడు. ఎక్కడ చూసినా గ్రామాల్లో పూరి గుడిసెలు అలాగే ఉన్నాయి. ఈ ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు చాలా అభివృద్ధి చెందారు అనే మత్తులో వీరు ఉన్నారు తప్ప పేదవాడు పేదవాడు గానే ఉన్నాడు గుడిసెలో ఉన్నాడు ఊరి గుడిసెల్లోనే మగ్గిపోతున్నాడు. నిజంగా ఈ ప్రభుత్వాలు పేదవాడి కోసమే పుట్టుంటే ఈరోజు ఈ ఆర్థిక అసమానతలు ఉండే వి కావు నాలాంటి వాడు రాజకీయ పార్టీ పెట్టాల్సిన అవశ్యకత కూడా ఉండేది కాదు పేదవాడికి సేవ చేయాలనే సత్ సంకల్పం తోటే మా పార్టీ పుట్టింది మా సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో ప్రజలకు పని కల్పించి దాని ద్వారా వచ్చే ఆదాయంతో వాళ్లు ఆర్థికంగా బలోపేతం అవుతారు. మా మేనిఫెస్టో చూడండి ఒక ఆధార్ కార్డుతో పదివేల నుంచి పది లక్షల వరకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తామంటున్నాం. సన్న చిన్న కారు రైతులు భూమిలేని పేదలకు మూడు ఎకరాల భూమి పంచుతాం అంటున్నాము . అలాగే కుటీర పరిశ్రమని ప్రోత్సహించి నైపుణ్యత శిక్షణ శిబిరాల ద్వారా వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగం వచ్చేవరకు వారు ఎంచుకున్న రంగంలో వారిని తీర్చిదిద్దడం రాష్ట్రంలో ఎక్కడా కూడా లేదు. నిరుద్యోగం అనేది లేకుండా చేస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. దాన్ని తూచా తప్పకుండా ఆచరించి చూపిస్తామని ఆయన తెలిపారు.

# బాలికల సాధికారత కోసం సేవా భారతి వినూత్న కార్యక్రమం

**ఫిబ్రవరి 11న... రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్**
**మద్దతుగా నిలిచిన పలు కార్పొరేట్ కంపెనీలు**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): సమాజ సంక్షేమానికి అంకితమైన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ, సేవా భారతి తన వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' 8వ ఎడిషన్ ను ఫిబ్రవరి 11 ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నట్లు సేవాభారతి అధ్యక్షులు డి.దుర్గారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీమతి ఉషా అయ్యర్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవాభారతి కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ లోని మురికివాడల్లోని ఆడపిల్లల అభ్యున్నతికి కృషి చేయబోతున్నట్లు తెలిపారు. కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు 10,236 మంది బాలికలకు సాధికారత కల్పించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 2030 నాటికి 1,00,000 మంది ఆడపిల్లల భవిష్యత్ ప్రణాళికల ద్వారా సాధికారత లభించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అన్నారు. ఈ రన్ కు ఫ్రీడమ్ ఆయిల్, గ్లోబల్ డేటా, ఇన్ఫోసిస్, జీఈపీ, హెల్త్ ఎడ్జ్, యశోద హాస్పిటల్స్, సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్, బీడీఎల్, మిథాని వంటి సంస్థలు సహకరిస్తున్నాయి. వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా రాబోయే "రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్" కార్యక్రమంలో పాల్గొనాలని దాతలను కోరారు. నిరుపేద ఆడపిల్లల భవిష్యత్ ను మార్చే లక్ష్యానికి సేవాభారతి కట్టుబడి ఉందని, మా లక్ష్యానికి 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమం నిదర్శనమన్నారు. అలాగే 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమానికి దాతలు, రన్నర్లు అధికారిక వెబ్సైట్: www.runforagirlchild.org ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సేవాభారతి ఇతర సభ్యులు పిలుపునిచ్చారు. ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు శ్రీనివాస్ తాడూరి 96180 36965 నంబరులో సంప్రదించమని విజ్ఞప్తి చేశారు.

## యాసంగి పంటల సాగుకు సమృద్ధిగా నీటి విడుదల

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, జనవరి 2, ప్రజాపాలన : జిల్లాలో యాసంగి పంటల సాగుకు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా సమృద్ధిగా సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి నీటి పారుదల శాఖ అధికారులు, ఇంజనీర్లు, తహశిల్దార్లు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి పంటల సాగు కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని దాదాపు 15 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ నెల 6వ తేదీ నుండి సాగునీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 90 రోజుల ఆరుతడి పంటలకు సాగునీరు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ చెరువులు, బావులు నింపడం జరుగుతుందని, యాసంగికి సాగునీటి సరఫరాలో విద్యుత్ హెచ్చుతగ్గులు, నీటి లీకేజీ సంబంధిత సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డి-30 వరకు ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారబంధీ పద్ధతిలో నీటి విడుదల జరుగుతుందని, ఏప్రిల్ 15వ తేదీ వరకు సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. 90 రోజుల పాటు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీరు అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి వ్యవసాయ అధికారుల సూచన మేరకు లబ్ధి చేకూరే పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం ఎత్తిపోతల పథకం ఈ.ఈ. కె,దశథం, ఎల్లంపల్లి ప్రాజెక్టు డిప్యూటీ ఈ.ఈ. బుచ్చిబాబు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వ చేయూత ఉంటుంది: కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల

చీరాల, జనవరి 02, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధికి, తీర ప్రాంతాలలో అభివృద్ధి పనులకు, మత్స్యకారుల అభ్యున్నతికి, కేంద్ర ప్రభుత్వ చేయూత ఎప్పుడూ ఉంటుందని, కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల స్పష్టం చేశారు. చీరాల మండలం, వాడరేవు గ్రామంలో సాగర పరాక్రమ ఫేస్‌లో భాగంగా,మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి, కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల ముఖ్య అతిథి గా హాజరయ్యారు. చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు లు, బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాతో కలిసి, కేంద్ర మంత్రి పర్షోత్తమ రూపాలకి ఘన స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా అత్యంత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ.సరోజినీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

## ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జనవరి 02, ప్రజాపాలన : ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన అందరికీ అందేలా అమలు చేస్తామని మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్ రావు తెలిపారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేంసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం . ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా కార్డు పరిధిని రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈ నెల 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో గ్యారంటీల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు కొరకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

**అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కార్యచరణ ప్రకారం జరుగుతుందని, అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుఫారములు సంబంధిత అధికారుల ద్వారా అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు / గ్రామ సభ వద్దకు రావాలని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు అందజేయాలని తెలిపారు. ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు, మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాలు ఉన్నాయని, దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 702 కౌంటర్లను చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురు కాల్పుల్లో మైనర్ బాలిక మృతి

బీజాపూర్ ప్రజాపాలన ప్రతినిధి:ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఆరేళ్ల మైనర్ బాలిక మృతి చెందింది. బాలిక తల్లి చేతికి కాల్పుల గాయాలు అయ్యాయి. ఈ ఎన్కౌంటర్లో ఇద్దరు డీఆర్జీ జవాన్లకు కుడా గాయాలు అయ్యాయి. బాధిత కుటుంబానికి సహాయం చేసేందుకు ఏఎస్పీ పోలీసు బలగాలతో గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎదురు కాల్పుల్లో భైరం ఘడ్ ఏరియా కమిటీ సెక్రటరీ చంద్రన్న, మరికొందరు నక్సలైట్లకు గాయాలు అయినట్లు సమాచారం. ఘటనస్థలంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది

## ఉప తాసీల్దార్ పై కేసు నమోదు

కరీంనగర్ ప్రజాపాలన ప్రతినిధి:వీణవంక తాహాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు అయినట్లు సమాచారం. బేతిగల్ గ్రామానికి చెందిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం డిజిటల్ కీ చోరీ చేసి తప్పుడు ధృవీకరణ పత్రం జారీ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. తహసిల్దార్ తిరుమలరావు ఫిర్యాదు మేరకు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, అర్జిదారు రమాదేవి లపై పోలీసులు కేసు నమోదు చేసారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం అన్నదానం



మధిర రూరల్ జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆత్కూరు గ్రామంలో శ్రీ అభయఆంజనేయ స్వామి దేవాలయంలో దాతల సహకారం తో అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు ఈరోజు ముఖ్య అతిథిగా పాల్గొనిఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రంగా హనుమంతరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅన్ని దానాల కంటే అన్నదానం మిన్న అంటూ ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్కూర్ రింగ్ రోడ్డులో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు అన్నదాన కార్యక్రమాన్ని దాతలు లిసీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావుమధులత ,మరియు మనవరాలు సార్యలి చేతుల మీదుగాప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం కార్యక్రమం చేయటం వల్ల ఆంజనేయ స్వామి దీవెనలు అందరికీ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి శ్రీనివాసరావు- నాగలక్ష్మి, ఆలయ కమిటీ మరియు అనేక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మధిర జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి మంగళవారం నాడులిప్రజా పాలన గ్రామ సభను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కేతనేని ఇందు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కేతినేని ఇందు కోరారు. ఈరోజు బోనకల్లు మండలం మోటమర్రి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచి కేతినేని ఇందు మాట్లాడుతూ అర్హులైన పేదలందరూ ఐదు గ్యారెంటీ పథకాల కోసం అధికారులు అందించిన ఒకే ఒక్క దరఖాస్తు ద్వారా దరఖాస్తు చేసుకొని రసీదు పొందాలన్నారు. అనంతరం బోనకల్ ఎమ్మార్వో స్వయంగా దరఖాస్తులు పూర్తి చేయటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతినేని ఇందు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్ , ( ప్రజాపాలన) : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామివారి ప్రసాదం అందజేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి



మంచిర్యాల టౌన్, జనవరి 02, ప్రజాపాలన : సావిత్రి బాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, భారతరత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచిన గొప్ప ధైర్యశాలి సావిత్రిబాయి పూలే తన జీవితంలో అనేక ఆటుపోట్లను అనేక అవమానాలను అలవోకగా భరించి సమాజ సేవలో జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త, ఆమె జీవితం నేటి మహిళలకు ఆదర్శం అలాంటి మహిళను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరం ఆమె జయంతి ని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించినప్పుడు సరైన గుర్తింపు లభించినట్టు అవుతుంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలు బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ శ్రీపతి రాములు అరెందుల రాజేశం అంకం సతీష్ మిట్టపల్లి రాజశేఖర్ ముడుసు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్,జనవరి 02, ( ప్రజాపాలన ) : అంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, కుల సంఘాలు రూపోందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.మహేష్, ప్రధాన కార్యదర్శి ఖలీల్ బాషా, కోశాధికారి జే.రాజేష్, ఉపాధ్యక్షులు టీడీ.నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాజేష్, సభ్యులు రఘునాథ్ రెడ్డి, కేబిఆర్ ప్రసాద్, పోచయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.చింతల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపోందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను మంగళవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్ 2లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ తో పాటు రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్వశంకరయ్య లు పాల్గొని 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సిలివేరి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మధునాల జ్ఞానేశ్వర్, గోలి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ట్రెజరర్ నక్క గణేష్, జాయింట్ సెక్రటరీ సంతోష్, సత్యనారాయణ, వైకుంఠం, నర్సింహ, వినయ్, బీ.కె.లక్ష్మణ్, రాందాస్, డివిజన్ అధ్యక్షులు దేవర కొండ శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు జి.వి.భాస్కర్ రాజు, దుర్గారెడ్డి, మల్లారెడ్డి, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు. గాజుల రామారం శాఖ యూరో కిడ్స్ పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూరో కిడ్స్ మేనేజ్ మెంట్ సభ్యులు రమ్యశ్రీ, సంతోష్ కొరిమిళ్ల, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, వినస్ ఎన్ క్లేవ్ కాంతారావు, శ్రీనివాస్ రెడ్డి, ఓక్షిత ఎన్ క్లేవ్ గోపాల్ రెడ్డి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ మండలం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను మంగళవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యులు బాల బ్రహ్మచారి, రాజు చారి, కిషోర్ చారి, రవీంద్ర చారి, మల్లేష్ చారి, కమలాకర్ చారి, బిక్షపతి చారి, రవీందర్ చారి తదితరులు పాల్గొన్నారు. సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ , ముమ్మిడిశెట్టి వాసు యువసేన అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్.ఎస్.వాసు, ఎస్.అర్. నాయక్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు టీటీకే.శ్రీనివాస్, సభ్యులు గోపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, చౌడగం శ్రీనివాస్, కిషోర్, బాబీ, సభ్యులు, కాలనీ వాసులతో పాటు ముమ్మిడిషెట్టి వాసు యువసేన సభ్యులు మారుతి నాయుడు పిప్పల, చారి, రెడ్డి వేణు బాబు, ఫణి, సుధాకర్, వెంకట్, సాయి, దారెల్లి రవి, గోపాల్ రావు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు జరిగిన కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా లు పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, బాబు గౌడ్, ఆంజనేయులు యాదవ్, పాపులు గౌడ్, పాపి రెడ్డి, అజాం, దాసు, సయ్యద్ సాజిద్, మెట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని సూపర్ మాక్స్ కార్మికులు వినతి



కుత్బుల్లాపూర్, జనవరి 02, ( ప్రజా పాలన ) :సూపర్ మాక్స్ పరిశ్రమ యాజమాన్యం కంపెనీని లాకౌట్ చేసి దాదాపు 18 నెలలు గడుస్తున్న యాజమాన్యం తమ గోడును పట్టించుకోవడం లేదని కార్మికులు మంగళవారం టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతి రెడ్డి మాట్లాడుతూ సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఐ. టి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గత 18 నెలలుగా 1000 మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 12 నెలల నుండి తాము రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ తమను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న రంగన్న,రామకృష్ణ రెడ్డి లకు కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, జనవరి 02, ( ప్రజా పాలన ) : 2024 నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని వారి నివాసంలో మంగళవారం మేడ్చల్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చామకూర మల్లా రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) నూతన సంవత్సర 2024 సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ మంగళవారం మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదం తీసుకున్ననారు. మేడ్చల్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతున్ని మల్లారెడ్డి కోరుకున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ కాలనీ అధ్యక్షులు రాధా కిషన్, డివిజన్ సెక్రెటరీ వరీకల శ్రీనివాస్, డివిజన్ బీసీ అధ్యక్షులు శంకరా చారి, బండారి మల్లేష్, కూరెళ్ల ఉపేందర్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, (ప్రజా పాలన) : 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు మంగళవారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ను కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కుత్బుల్లాపూర్ ప్రజలంతా అయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.

## ఇందిరమ్మ అభయహస్తం 6 గ్యారంటీ స్కీం పథకాలను సద్వినియోగం చేసుకోండి ఎంపీపీ లలిత



మధిర 2 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని ఇల్లూరు గ్రామపంచాయతీ నందు ప్రజాపాలన లో భాగంగా ఇందిరమ్మ అభయహస్తం పథకాలకు సంబందించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి మధిర మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి మెండెం లలిత హాజరైనారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట రామారావు ,యంపిడిఓ సిలార్ ,గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తెపరుపు సంగయ్య ,ఉప సర్పంచిగా జవ్వాజి.వాణి ,వార్డు మెంబర్ షేక్.ఖాసీంబీ ,కోట రాకేష్ ,షేక్ ఫరీద్ ,దామా శేషగిరిరావు ,అధికారులు మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి :మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



మధిర జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని 10,13,20 వ వార్డ్ లలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు 13 వార్డ్ కౌన్సిలర్ బిక్కి అనిత ,మునిసిపల్ కమీషనర్ రమాదేవి తాసిల్దార్,మునిసిపల్ మేనేజర్,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 03, జనవరి 2024

## వలసాధిపత్యం లక్ష్యంగా విద్యావిధానం

హిందూత్వ శక్తుల విషయానికి వస్తే వారేనాడూ స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా లేరు. దేశ నిర్మాణం అనే విషయం వారికేనాడూ అర్థం కాలేదు, కాదు కూడా. సామ్రాజ్యవాదం ప్రభావం ఏమిటో, ఆ ప్రభావం నుండి మన ప్రజలను ఎందుకు బైటకు తీసుకురావాలో కూడా వాళ్ళకి బోధపడే విషయం కాదు. కేవలం మన ప్రాచీన కాలపు ఘన కీర్తి గురించి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసే చదువులు ఉంటే చాలు. అందుకే కోర్సులలో సామ్రాజ్యవాద భావజాలం నిండి వున్నా, దానితోబాటు కొంత వైదిక పరిజ్ఞానాన్ని జోడిస్తే చాలు వాళ్ళకి. ప్రస్తుతం మన దేశంలో అమలులోకి వస్తున్న విద్యావిధానం సరిగ్గా ఇటువంటిదే. కేవలం సాయుధ బలంతోనో లేక ఆర్థిక శక్తితోనో మాత్రమే సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ దేశాల మీద తన పెత్తనాన్ని సాగిస్తుందనుకోవద్దు. భావజాల రంగంలో సైతం తన ఆధిపత్యాన్ని నెలకొల్పి, తద్వారా తాను ఏ విధంగా కోరుకుంటోందో, అదేమాదిరిగా బాధిత దేశాల ప్రజలు ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రభావితం చేస్తుంది. అందుచేత మూడవ ప్రపంచ దేశాలలో స్వాతంత్ర్యం నెలకొనాలంటే ముందుగా ఆ దేశాల ప్రజల మనస్సుల మీద ఉన్న వలసాధిపత్యాన్ని వదిలించుకోవాలి. సామ్రాజ్యవాద వక్రీకరణల తెరలను చీల్చుకుని ఆ ప్రజలు వాస్తవం ఏమిటో గ్రహించగలగాలి. వలసవాద వ్యతిరేక పోరాటం ఈ వాస్తవాన్ని గుర్తించింది. నిజానికి ఈ చైతన్యం ఉదయించినప్పుడే ఆ పోరాటం మొదలైంది. ఐతే, రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన సామ్రాజ్యవాద ఆధిపత్యం అంతటితో ముగిసిందని అనుకోరాదు. కొత్తగా స్వతంత్రం పొందిన దేశాల్లో సామ్రాజ్యవాదపు తప్పుడు భావజాల ప్రభావాన్ని అంతం చేసే విధంగా అక్కడ విద్యా వ్యవస్థ నిరంతరం పాటుపడాల్సి వుంటుంది. ఇది జరగాలంటే మన దేశంలోని విద్యా వ్యవస్థల్లో బోధనాంశాలు, పాఠ్యాంశాలు సామ్రాజ్యవాద దేశాల్లోని విద్యా వ్యవస్థల్లో బోధించే వాటికి భిన్నంగా ఉండాలి. సాంఘిక శాస్త్రాలలో, భాష, లలిత కళలు తదితర అంశాలలో మన దేశ వర్తమానాన్ని అర్థం చేసుకోవాలంటే వలస పాలనలోని మన గతాన్ని, ఆ పాలన ఫలితాలను సక్రమంగా అర్థం చేసుకోవాల్సిందే. ఐతే, సామ్రాజ్యవాద దేశాలలోని విశ్వవిద్యాలయాలు వలస పాలనకు సంబంధించిన గతంతో సంబంధం లేకుండా మన వర్తమానాన్ని వివరించడానికి పూనుకుంటాయి. మన దేశం వెనుకబడిపోడానికి కారణాలు మన సోమరిపోతు తనం అనో, మనకు వ్యాపార దక్షత లేకపోవడం అనో, మన మూఢవిశ్వాసాలు అనో, లేకపోతే మన అధిక జనాభా అనో చెప్తాయి. ఇక ప్రకృతి శాస్త్రాల విషయంలో కూడా మూడో ప్రపంచ దేశాల విశ్వవిద్యాలయాలలోని పాఠ్యాంశాలు సామ్రాజ్యవాద దేశాలలోని పాఠ్యాంశాలు ఒకే మాదిరిగా ఉండకూడదు. ఐన్‌స్టీన్ సిద్ధాంతంలోనో, క్వాంటం ఫిజిక్స్ లోనో సామ్రాజ్యవాద భావజాలం ఉందని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. సామ్రాజ్యవాద దేశాలలో శాస్త్రవిజ్ఞానం ప్రాధాన్యతలు, సవాళ్ళు వేరు. మూడవ ప్రపంచ దేశాలలో ప్రాధాన్యతలు, సవాళ్ళు వేరు. ఇరవయ్యో శతాబ్దపు ప్రముఖ మార్క్సిస్టు మేధావి, బ్రిటిష్ శాస్త్రవేత్త అయిన జెడి బెర్నాల్ అభిప్రాయం ఇది. మూడవ ప్రపంచ దేశాల విశ్వవిద్యాలయాలలో కోర్సులు, పాఠ్యాంశాలు అచ్చం సామ్రాజ్యవాద దేశాల యూనివర్సిటీలలోని కోర్సుల మాదిరిగానే ఉండా లనుకోవడమే సామ్రాజ్యవాద భావజాలపు ఆధిపత్యానికి నిదర్శనం. నయా ఉదారవాద విధానాలకు పూర్వ కాలంలో మన దేశ విద్యావిధాన రూపకర్తలకు ఈ విషయం అవగాహనలో ఉంది. ఆ కాలపు విద్యా వ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, ఆ విధ్యావిధానపు దార్శనికతలో లోపం ఉందని చెప్పలేం.నయా ఉదారవాద విధానాలు మొదలయ్యాక పరిస్థితులలో మార్పులు చోటు చేసుకోవడం మొదలైంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో భారత బడా బూర్జువావర్గం పెనవేసుకుపోవడం మొదలైంది. మన దేశంలోని ఉన్నత మధ్యతరగతి యువత బహుళజాతి కార్పొరేషన్లలో ఉద్యోగాలకోసం వెంపర్లాడడం పెరిగిపోయింది. విదేశీ మార్కెట్లకు సరుకులను ఎగుమతి చేయడం మీద, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం మీద అంతకంతకూ మన దేశాభివృద్ధి ఆధారపడడం మొదలైంది. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు సైతం మళ్ళీ ఈస్ట్ ఇండియా కంపెనీని మన దేశానికి ఆహ్వానించాలని సూచించేదాకా పోయారు. నయా ఉదారవాదం అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. ఈ ఆధిపత్యం ప్రపంచం అంతటా ఒకే విధంగా ఉండే సాంకేతిక యాజమాన్యంతో ముడిపడింది. అందుచేత ప్రపంచవ్యాప్తంగా ఒకేరూపంలో ఉండే విద్యా విధానం కావాలన్న వత్తిడి పెరిగింది. ఆ విధమైన విద్యావిధానం ఉంటేనే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి కావలసిన సాంకేతిక నిర్వహణాధిపత్యం ప్రపంచమంతటా నెలకొల్పడం సాధ్యపడుతుంది. అటువంటి విద్యావిధానం సామ్రాజ్యవాద దేశాలలో తయారైందే అయివుండాలి. ఇప్పుడు విద్యావిధానం విద్యార్థుల మెదళ్ళను సామ్రాజ్యవాద ప్రభావం నుండి బైటకు తేవడం అనే లక్ష్యంతో కాకుండా, మళ్ళీ వారిని సామ్రాజ్యవాద బంటుల మాదిరిగా తయారుచేసే లక్ష్యంతో రూపొందుతోంది. ఈ సంగతిని దృష్టిలో ఉంచుకునే గత యుపిఎ ప్రభుత్వం భారత దేశంలో తమ బ్రాంచీలను నెలకొల్పాలని విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిం చింది. మన దేశంలోని కొన్ని యూనివర్సిటీలను దత్తత తీసుకుని వాటిని విదేశీ యూనివర్సిటీల మాదిరిగా తీర్చిదిద్దా లని కోరింది. ఆ విధంగా ఇక్కడికి ఆహ్వానించబడిన ఆక్స్‌ఫర్డ్, హార్వార్డ్, కేంబ్రిడ్జ్ వంటి విదేశీ యూనివర్సిటీలు ఇక్కడి సిలబస్‌ను అనుసరించనవసరం లేదని, తమ తమ దేశాల్లో అమలు చేసే సిలబస్‌నే ఇక్కడ కూడా అమలు చేయాలని కోరింది. భారతీయ యూనివర్సిటీలలో, సామ్రాజ్యవాద దేశాలలోని యూనివర్సిటీలలో ఏకరూప బోధనాంశాలు, సిలబస్ లు ఉండేవిధంగా ఒక ప్రక్రియ మొదలైంది. అంటే వలసవాద భావజాలం నుండి బైటపడడానికి అంతవరకూ జరిగిన కృషిని తిరగదోడే క్రమం మొదలైంది. పార్లమెంటులో మన మానవ వనరుల అభివృద్ధిమంత్రి మన దేశంలో హార్వార్డ్ తరహా విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, అటువంటి చదువులకోసం భారతీయ విద్యార్థులు విదేశాలకు పోవలసిన అవసరమే లేకుండా చేస్తామని ప్రకటించారు కూడా. యుపిఎ ప్రభుత్వం ప్రారంభించిన ఈ ప్రక్రియను ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చాక చాలా వేగంగా కొనసాగించింది. ఈ ప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యా విధానం సామ్రాజ్యవాద దేశాల విద్యా వ్యవస్థ మాదిరిగానే ఉండే వ్యవస్థను ఇక్కడ నెలకొల్పడం అనే భావనకు అధికారికంగా ముద్ర వేసింది. అంటే ఉమ్మడి బోధనాంశాలు, కోర్సులు ఇక్కడ నిర్వహించాల్సి వుంటుంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# నైతిక ప్రమాణాలను కోల్పోయిన భారత్


ఇజ్రాయిలీలు పాలస్తీనియన్లను నిర్దాక్షిణ్యంగా చంపడం గురించి మనం ఏమీ మాట్లాడకుంటే, మనం కూడా దానిలో భాగస్వాములమైనట్లే. మన నైతికతలో ఏదో ఒక మార్పు శాశ్వతంగా ఉంటుంది. ఇళ్ళు, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు, పాఠశాలలు, యూనివర్సిటీల పై బాంబులు కురిపిస్తుండగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులైనప్పుడు, శిథిలాల కింద నుంచి ప్రాణాలు కోల్పోయిన పిల్లల్ని బయటకు లాగుతున్నపుడు, మనం సహాయం చేస్తున్నామా? గాజా సరిహద్దులు మూసివేయబడ్డాయి. ప్రజలు ఎక్కడికీ వెళ్ళలేరు. వారికి గూడు, కూడు, నీళ్ళు లేవు. సగం కంటే ఎక్కువ జనాభా ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్య సమితి చెప్తున్నది. అయినా వారిపై నిర్విరామంగా బాంబులతో దాడి చేస్తున్నారు. ఒక జాతి హననాన్ని పట్టించుకోలేని స్థాయికి మొత్తం ప్రజల్ని అమానవీయంగా మార్చడాన్ని మరోసారి చూడబోతున్నామా మనం ? నేనీరోజు అత్యవసరమైన విషయం గురించి మాట్లాడాలని అనుకుంటున్నాను. మన దేశం తన నైతిక ప్రమాణాలను కోల్పోయింది. అత్యంత హేయమైన నేరాలు, జాతి సంహారం, జాతి ప్రక్షాళనకు పిలుపునిచ్చే భయంకరమైన ప్రకటనలను రాజకీయ ప్రతిఫలాలతో స్వాగతిస్తున్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉంటుండగా, పేదలకు రొట్టె ముక్కలు విసరడమనేది వారిని పేదలుగా మార్చే శక్తులకు మద్దత నివ్వడమే అవుతుంది. నేడు మనల్ని తికమక పెట్టే చిక్కు సమస్య ఏమంటే ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తమను తాము నిర్వీర్యం చేసుకునే విధంగా ఓట్లు వేస్తున్నట్లు కనపడుతున్నారు. వారు అందుకుంటున్న సమాచారం ఆధారంగా వారు ఈ పని చేస్తున్నారు. ఆ సమాచారం ఏమిటి? దానిని నియంత్రించేదెవరు? ఎవరు సాంకేతికతను నియంత్రిస్తారో వారే ప్రపంచాన్ని నియంత్రిస్తారు. కానీ చివరికి, ప్రజల్ని ఎవరూ నియంత్రించలేరనీ, ఒక కొత్తతరం తిరుగుబాటు చేస్తుందని నేను నమ్ముతాను. అక్కడ ఒక విప్లవం వస్తుంది. క్షమించండి, విప్లవాలు వస్తాయి. ఒక దేశంగా, మనం మన నైతిక ప్రమాణాలను కోల్పోయామని నేను అన్నాను. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు-యూదులు, ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు, కమ్యూనిస్టులు, నాస్తికులు గాజాలో తక్షణమే కాల్పులు విరమించాలనే పిలుపుతో ప్రదర్శనలు చేస్తున్నారు. కానీ ఒకప్పుడు వలస ప్రజలకు, పాలస్తీనాకు నిజమైన స్నేహితుడు, ఒకప్పుడు వేలాది మంది ప్రదర్శనలను చూసిన మన దేశంలోని వీధులు నేడు నిశ్శబ్దంగా ఉన్నాయి. చాలామంది మన రచయితలు, ప్రజా మేధావులు, అందరూ కాదు కానీ కొద్దిమంది కూడా మౌనంగా ఉండిపోయా రు. ఎంతటి ఘోరమైన అవమానం! ఎంతటి ముందు చూపు లేని తనం! మన ప్రజాస్వామ్య నిర్మాణాలు క్రమ పద్ధతిలో కూల్చివేయబడడం, అపురూపమైన వైవిధ్యంతో కూడిన మన దేశం ఒకే విధమైన జాతీయవాదం అనే సంకుచిత ఆలోచనగా మారడం గమనిస్తుంటే, తమను తాము మేధావులుగా చెప్పుకునే వారు,మన దేశం కూడా ముక్కలవుతుందనే విషయాన్ని తెలుసుకోవాలి. ఇజ్రాయిలీలు పాలస్తీనియన్లను నిరాక్షిణ్యంగా చంపడం గురించి మనం ఏమీ మాట్లాడకుంటే, మనం కూడా దానిలో భాగస్వా ముల మైనట్లే. మన నైతికతలో ఏదో ఒక మార్పు శాశ్వతంగా ఉంటుంది.



ఇళ్ళు, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు, పాఠశాలలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ రికార్డులపై బాంబులు కురిపిస్తుండగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులైనప్పుడు, శిథిలాల కింద నుంచి ప్రాణాలు కోల్పోయిన పిల్లల్ని బయటకు లాగుతున్నపుడు, మనం సహాయం చేస్తున్నామా? గాజా సరిహద్దులు మూసివేయ బడ్డాయి. ప్రజలు ఎక్కడికీ వెళ్ళలేరు. వారికి గూడు, కూడు, నీళ్ళు లేవు. సగం కంటే ఎక్కువ జనాభా ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి చెప్తున్నది. అయినా వారిపై నిర్విరామంగా బాంబులతో దాడి చేస్తున్నారు. ఒక జాతి హననాన్ని పట్టించుకోలేని స్థాయికి మొత్తం ప్రజల్ని అమానవీయంగా మార్చడాన్ని మరోసారి చూడబోతున్నామా మనం? పాలస్తీనియన్లను అమానవీయంగా మార్చే ప్రణాళిక బెంజమిన్ నెతన్యాహుతో, అతని సిబ్బందితోనే మొదలు కాలేదు. అది దశాబ్దాల క్రితమే ప్రారంభమైంది. 2002, సెప్టెంబర్ 11న, 2001 మొదటి వార్షికోత్సవంలో నేను అమెరికాలో 'సెప్టెంబర్ రా' (కమ్ సెప్టెంబర్) అనే ప్రసంగం చేశాను. దానిలో నేను ఇతర సెప్టెంబర్ 11 వార్షికోత్సవాల గురించి మాట్లాడాను. ఆ రోజున 1973లో చిలీలో అధ్యక్షుడైన సాల్వడార్ అలెండీకి వ్యతిరేకంగా సీఐఏ అండతో చేసిన తిరుగుబాటు గురించి, అదేవిధంగా 1990 సెప్టెంబర్ 11న అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి డబ్ల్యూ బుష్ సీనియర్, ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేయాలన్న తన ప్రభుత్వ ప్రకటనపై మాట్లాడాను. ఆ తరువాత నేను పాలస్తీనా గురించి మాట్లాడాను. ఆ భాగాన్ని చదువుతాను. అది నేను 21 సంవత్సరాల క్రితం రాసిన విషయమని నేను మీకు చెప్పకుంటే, అది ఈ రోజు గురించేనని మీరనుకుంటారు. "సెప్టెంబర్ 11 మధ్య ప్రాచ్యంలో కూడా విషాద సంకేతం లాంటిది. 1922 సెప్టెంబర్ 11న అరబ్బుల ఆగ్రహాన్ని పట్టించుకోకుండా బ్రిటీష్ ప్రభుత్వం పాలస్తీనాలో ఒక ఆజ్ఞను జారీ చేసింది. సర్వోన్నతాధికారం గల బ్రిటన్ జారీ చేసిన 1917 బాల్ఫోర్ ప్రకటనను అనుసరించి, దాని సైన్యాన్ని గాజా గేట్ల బయట కేంద్రీకరించింది. బాల్ఫోర్ ప్రకటన, యూదు ప్రజల కోసం ఒక జాతీయ నివాసాన్ని ఇస్తామని యూరోపియన్ జియోనిస్టులకు హామీ ఇచ్చింది. ఆ సమయంలో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి జాతీయ మాతృభూములను లాక్కొని, స్వాధీనం చేసుకునే స్వేచ్ఛ ఉండేది. సర్వోన్నత అధికారం, ప్రాచీన నాగరికతలను అత్యంత నిర్లక్ష్యంగా బలిచేసింది. మానని రణాల వంటి పాలస్తీనా, కాశ్మీర్‌లు ఆధునిక ప్రపంచానికి సామ్రాజ్యవాద బ్రిటన్ ఇచ్చిన బహుమతులు. ఈనాడు రగు లుతున్న అంతర్జాతీయ ఘర్షణలను పెంచే ందుకే సృష్టించిన ఉద్రిక్త పునా దులు. 1937లో విన్‌స్టన్ చర్చిల్ పాలస్తీనియన్ల గురించి ఇలా అన్నాడు: "తాను అనుభవించలేని వాటిని ఇతరులకు కాకుండా చేసే వ్యక్తి తనకే ఆ హక్కు ఉంటుందనే విషయాన్ని నేను అంగీకరి ంచను. ఉదాహరణకు అమెరి కాలో రెడ్ ఇండియన్స్‌కు, ఆస్ట్రేలియాలో నల్లజాతి వారికి సంబంధించి పెద్ద తప్పు జరిగిందంటే నేను ఒప్పుకోను. ఒక బలమైన జాతి, ఉన్నత శ్రేణిలోని జాతి, ప్రాపంచిక జ్ఞానం గల జాతి ఆ రకంగా వచ్చి, వారి స్థానాన్ని ఆక్రమించడం ద్వారా ఈ ప్రజలకు తప్పు జరిగిందనే విషయాన్ని నేనొప్పుకోను." అదే, పాలస్తీనియన్ల పట్ల ఇజ్రాయిల్ రాజ్యం వైఖరిని ఏర్పరిచింది. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి గోల్డా మెయిర్, "పాలస్తీనియన్లు ఉనికిలో లేరు" అని 1969లో అన్నారు. ఆమె వారసుడు, ప్రధానమంత్రి లెవీ ఎష్కోల్, "పాలస్తీనియన్లు ఏమిటి? నేను పాలస్తీనా వచ్చినప్పుడు, 2 లక్షల 50 వేల మంది యూదేతరులు, ప్రధానంగా అరబ్బులు, బెడౌయిన్లు ఉండేవారు.'' అన్నాడు. "పాలస్తనియన్లు రెండు కాళ్ల జంతువులు" అని ఒకరు, పాలస్తీనియన్లు అణగ దొక్కాల్సిన "ఎదతలు" అని మరొక ప్రధాని అన్నా రు. ఇది రాజ్యాధినేతల భాష, ఇవి సామాన్యుల మాటలు కాదు. భూమి లేని ప్రజల కోసం ప్రజలు లేని భూమి గురించిన భయంకరమైన కథనం అలా మొదలైంది. 1947లో ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను విభజించి, పాలస్తీనా భూమిలో 55 శాతం జియోనిస్టులకు కేటాయించింది. సంవత్సరం లోపే వారు 76 శాతం భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1948 మే 14న, ఇజ్రాయిల్ రాజ్యాన్ని ప్రకటించారు. ఈ ప్రకటన కొద్ది నిమిషాల తరువాత అమెరికా ఇజ్రాయిల్‌ను గుర్తించింది. వెస్ట్ బ్యాంక్ ను జోర్డాన్‌లో కలిపారు. గాజా స్ట్రిప్, ఈజిప్ట్ మిలిటరీ నియంత్రణలోకి వచ్చింది. పాలస్తీనా, శరణార్థులుగా మారిన వందలాది, వేలాది మంది పాలస్తీనా ప్రజల మనసుల్లో, హృదయాల్లో తప్ప ఉనికిలో మాత్రం లేకుండా పోయింది. 1967లో ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్‌లను ఆక్రమించింది. దశాబ్దాలుగా తిరుగుబాట్లు, యుద్ధాలు కొనసాగుతున్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సంధులు, ఒప్పందాలపై సంతకాలు చేశారు. కాల్పుల విరమణ జరగాలని ప్రకటిం చారు, వాటిని ఉల్లంఘించారు. కానీ రక్తపాతం మాత్రం అంతం కాదు. పాలస్తీనా ఇప్పటికీ అక్రమమైన ఆక్రమిత ప్రాంతంగానే మిగిలింది. దాని ప్రజానీకం అమానవీయమైన పరిస్థితుల్లో బతుకుతున్నారు. వారు అక్కడ సామూహిక శిక్షలకు గురవుతూ, 24 గంటల కర్ఫ్యూలో మగ్గుతున్నారు. ప్రతీరోజు వారిని క్రూరంగా అవమానిస్తున్నారు. వారి ఇళ్ళ ఎప్పుడు కూల్చివేయబడతాయో, వారి పిల్లలపై ఎప్పుడు కాల్పులు జరుగుతాయో, వారి విలువైన చెట్లను ఎప్పుడు నరికివేస్తారో, వారి రోడ్లు ఎప్పుడు మూసివేస్తారో, ఆహార పదార్థాలు, మం దులు కొనేందుకు మార్కెట్లకు వెళ్ళేందుకు ఎప్పుడు అనుమతిస్తారో వారికి అస్సలు తెలియదు. వారెలాంటి గౌరవం లేకుండా, కనుచూపు మేరలో ఆశ కనిపించని స్థితిలో బతుకుతున్నారు. వారికి వారి భూములపై, వారి భద్రతపై, వారి కదలికలపై, వారి సమాచారంపై, వారి నీటి సరఫరాపై నియంత్రణ లేదు. తమ ఆగ్రహాన్ని అదుపు చేసుకోలేని పాలస్తీనా యువకులు తమను తాము మానవ బాంబులుగా మార్చుకొని, ఇజ్రాయిల్ వీధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తూ వారిని వారు ఆత్మాహుతి చేసుకుంటూ, సాధారణ ప్రజల్ని చంపుతూ, రోజువారీ జీవితంలో భయాన్ని నింపుతూ చివరికి రెండు సమాజాల అనుమానాలను, పరస్పర ద్వేషాన్ని కఠినతరం చేస్తున్నారు. ప్రతీ బాంబు దాడి పాలస్తీనా ప్రజలపై కనికరం లేని ప్రతీకారాన్ని, కష్టాల్ని ఆహ్వానిస్తోంది. అయితే ఆత్మాహుతి దాడి అనేది వ్యక్తిగత నిరాశతో కూడిన చర్య అవుతుంది, అది విప్లవ వ్యూహం కాదు. ఈ పరిస్థితుల్లో శాంతియుతమైన, నిష్పాక్షిక పరిష్కారాన్ని కోరుతూ ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్‌తో పాటు అమెరికా ప్రభుత్వం నిరోధించింది. ఇజ్రాయిల్ చేసిన ప్రతి యుద్ధానికి అమెరికా మద్దతు పలికింది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి చేసినప్పుడు, పాలస్తీనియన్ల ఇళ్ళను ధ్వంసం చేసేది అమెరికా క్షిపణులే. ప్రతీ సంవత్సరం అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును (కొన్ని బిలియన్ డాలర్లను) ఇజ్రాయిల్ పొందుతున్నది.నేడు పాలస్తీనా పౌరులపై ఇజ్రాయిల్ వేస్తున్న ప్రతి బాంబు, ప్రతి ట్యాంక్, ప్రతి బుల్లెట్ పైన అమెరికా పేరు ఉంటుంది. అమెరికా హృదయపూర్వక మద్దతు లేకుండా ఇంత జరగదు. డిసెంబర్ 8న, ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో కాల్పుల విరమణకు అనుకూలంగా 13 సభ్య రాజ్యాలు ఓటు వేసినప్పుడు ఏం జరిగిందో మనం చూశాం, అమెరికా దానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. నల్ల జాతి అమెరికన్ అయిన అమెరికా డిప్యూటీ అంబాసిడర్ ఆ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ చెయ్యి ఎత్తిన వీడియో చూస్తుంటే మనసు దహించివేస్తుంది. సామాజిక మాధ్యమంలో తీవ్ర విమర్శలు చేసిన కొం దరు వ్యాఖ్యాతలు దీనిని పీకముడి సామ్రాజ్యవాదం.

## అప్డేట్

ఆచరణ లేని స్టేటసులు
అది చూసి అయోమయంలో అమాయకులు
మస్తిష్కంలో యురేకా తడబడినట్టుగా
సెల్ఫీ కుడి ఎడమై కనిపిస్తున్నా
అదే నమ్మే ఫాలోవర్
అనుకరణల ఆలోచనలు ఒకవైపు
మూలం తెలియక వథా అయ్యే కామన్ మెన్ టైం
ముఖ పుస్తకంలో నిత్యం సూక్తుల చక్కర్లు
అనాథాశ్రయాల్లో సీనియర్ సిటిజన్లు
మది దోచే ఆర్టిఫిషియల్ అందాలు
కన్ఫ్యూజన్లో అదే నిజమనుకొని యూత్ పడిపోయే
కొత్త అంటూ అసలువన్నీ పక్కకు
అనవసర చెత్తను తెచ్చుకునే కాన్ఫిడెన్స్‌తో
దొంగ నవ్వులు నమ్మబలికే కస్టమర్లకు
టార్గెట్ నింపడానికి తన్లాటతో
నయా దుకాణాల సేల్స్‌మెన్ కాల్స్
లోకల్ అయిపోయే రోజు అబ్రాడ్ ఫోన్ కాల్స్



లైవ్ చాటింగ్, కాలింగ్‌తో అనవసర పనులు తెప్పలుగా
బంధాలు,అనుబంధాలు ఎక్కెను అటక్కు
రియాలిటీ లేని 'రిలేషన్ షిప్పులు'
మరెన్నో కావాలి అప్డేట్
కోటి కాంతులతో ఈ కొత్త సంవత్సరం
సరికొత్తగా ఇంద్రధనస్సులా

# హైదరాబాద్ లో కనిపించని కొత్త వేరియంట్



హైదరాబాద్, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి:మళ్ళీ కరోనా తన పని మొదలెట్టింది. జాగ్రత్తగా ఉండకపోతే ప్రమాదం తప్పదని వైద్యులు అంటున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కరోనా కొత్త వేరియెంట్ కేసులు నమోదు అవుతున్నాయి. తెలంగాణ లో కొత్త వేరియంట్ కనిపించక పోయినా రోజురోజుకు కరోనా కేసులు మాత్రం పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు 50కిపైగా యాక్టివ్ కేసులు తెలంగాణ లో ఉన్నాయి. అయితే అనుమానితుల సంపిల్స్ జీనోమ్ సీక్వెన్స్ కి పంపించారు అధికారులు.ఇప్పటికే కరోనా పై అప్రమత్తం గా ఉండాలని రాష్ట్రాలకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ అలెర్ట్ చేస్తూ లెటర్ లు రాసింది. ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయింది. గడిచిన వారం రోజుల్లో కరోనా అంశం పై సమీక్ష నిర్వహించారు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. అవసరమైన చర్యలు తీసుకోవాలని.. మెడిసిన్, మాస్క్ లు,టెస్ట్ ల విషంగా జాగ్రతగా వర్క్ అవుట్ చేయాలని సూచన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ టెస్ట్ ల సంఖ్య పెంచాలని ఆదేశాలు ఇచ్చారు. ఖీఖఅఖీ టెస్టుల సంఖ్య పెంచాలని సూచనా చేసిన ఆరోగ్య శాఖ .. రాష్ట్ర వ్యాప్తంగా 118 ప్రభుత్వ, ప్రైవేట్ ల్యాబ్స్‌లో టెస్టులు చేసేందుకు అవకాశం ఉందని వాటిని పూర్తి స్థాయిలో ఉపయోగించి టెస్టుల నీ పెంచాలని ఆదేశాలు ఇచ్చారు.గత రెండు వారాలుగా 6,344 శాంపిల్స్ సేకరణ చేయగా 50 కి పైగా ఆక్టివ్ కేసులు ఉన్నాయని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇటీవలే జరిగిన కరోనా పై రివ్యూ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు మంత్రి. ప్రతి రోజూ సాయంత్రం 4గంటల వరకు కరోనా బులెటిన్ విడుదల చేయాలని ఆదేశాలని ఇచ్చారు. అనుమానిత వ్యక్తి శాంపిల్స్ జీనోమ్ సీక్వెన్స్ కి పంపించాలని నిర్ణయం తీసుకుంది హెల్త్ డిపార్ట్మెంట్. ఇప్పటి వరకు 40 శంపిల్స్ నీ జీనోమ్ సీక్వెన్స్ కోసం పంపించారు అధికారులు. అయితే ఒక్క కేసు కూడా కరాన కొత్త వేరియంట్ గుర్తించ లేదని అధికారులు అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు పెద్ద ప్రమాదం లేకపోయినప్పటికి జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు వైద్యులు

# నిమిషానికి 1244 బిర్యానీలు...



హైదరాబాద్, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి: కొత్తేడాదికి ప్రజలంతా గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు. పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ న్యూఇయర్ సెలబ్రేషన్స్ గట్టిగా చేసుకున్నారు. డిసెంబర్ 31న జరిగిన అమ్మకాలు చూస్తేనే ఏ రేంజ్‌లో వేడుకలు జరిగాయో అర్థమవుతోంది. మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. ఇక బార్లు, పబ్బులు ప్రజలతో కిటకిటలాడాయి. ఇదిలా ఉంటే కొత్తేడాదికి ఆహ్వానం పలికే సమయంలో బిర్యానీలతో పాటు, కండోమ్స్ అమ్మకాలు సైతం భారీగా పెరిగినట్లు ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ తెలిపింది.కొత్తేడాది వేడుకల సమయంలో ఒక్క హైదరాబాద్‌లోనే ఏకంగా 4.8 లక్షలకు పైగా బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లు స్విగ్గీ తెలిపింది. 2023 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ సమయంలో వచ్చిన ఆర్డర్ల కంటే 1.6 రెట్లు ఎక్కువ ఆర్డర్లు రావడం విశేషం. హైదరాబాద్‌లో ప్రతీ నిమిషానికి 1244 ఆర్డర్లు వచ్చాయి. చివరి గంటలో సుమారుగా 10 లక్షల మంది స్విగ్గీ యాప్‌ను ఉపయోగించినట్లు కంపెనీ పేర్కొంది. న్యూఇయర్ వేడుకల సమయంలో ప్రతి గంటకు 1,722 యూనిట్ల కండోమ్స్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ తెలిపింది.ఇదిలా ఉంటే డిసెంబర్ 31న రెండు లక్షల కిలోల ఉల్లిపాయలు, 1.80 లక్షల కిలోల బంగాళాదుంపలు ఆర్డర్ చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఇదిలా ఉంటే కేవలం ఫుడ్ మాత్రమే కాకుండా కొత్తేడాది వేళ ఓయో రూమ్ బుకింగ్స్ కూడా రికార్డ్ స్థాయిలో జరిగాయి. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది రూమ్స్ బుకింగ్ 37 శాతం పెరిగాయి. డిసెంబర్ 30, 31 తేదీల్లోనే ఏకంగా 2.3 లక్షల ఓయో రూమ్స్ బుక్ కావడం విశేషం. ఎక్కువగా ఆయోధ్యలో గదులు బుక్ చేసుకున్నట్లు గణంకాలు చెబుతున్నాయి. గతేడాదితో పోల్చితే.. అయోధ్యలో 70 శాతం అధికంగా, గోవాలో 50%, నైనీతాల్‌లో 60%ఎక్కువగా రూమ్స్ బుక్ అయినట్లు ఓయో తెలిపింది.జొమాటోలో కూడా భారీగా ఆర్డర్లు వచ్చాయని ఆ కంపెనీ తెలిపింది. దాదాపు 3.2 లక్షల మంది జొమాటో డెలివరీ పార్ట్‌నర్స్ ఇయర్ ఎండ్‌లో సేవలు అందించారని తెలిపింది. ఇక దేశవ్యాప్తంగా ఏకంగా 2.5 లక్షల పిజ్జాలు అమ్ముడు పోయినట్లు స్విగ్గీ పేర్కొంది.

## ప్రజాపాలన సదస్సుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగత్స్య



మేడిపల్లి, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) ప్రజాపాలన సదస్సుపై ప్రజలకు అవగాహన కల్పించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగత్స్య అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ వార్డుసభలను అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యా ,మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య కలిసి పరిశీలించారు. ఇప్పటివరకు కౌంటర్ల ద్వారా తీసుకున్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డు లేని వారి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తుల స్వీకరణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మేడిపల్లి బస్తీ దవాఖాన పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య చికిత్స,వైద్య పరీక్షలు,మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ పి. సుధేష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలలోని అవుట్ సోర్సింగ్ ప్రిన్సిపాల్లను తొలగించాలి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 2(ప్రజా పాలన, ప్రతినిది) : గురుకుల విద్యాసంస్థలలో విధులు నిర్వహిస్తున్న అవుట్సోర్సింగ్ ప్రిన్సిపాల్లను తొలగించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలోడిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థలలో రెగ్యులర్ పిజిటి జూనియర్ లెక్చరర్స్ ఉండగా పోరుగు సేవల పద్ధతిలో అక్రమంగా రెస్పాలని నియమిస్తున్నారన్నారు. కాగజ్ నగర్ మైనార్టీ గురుకులం బాలుర 1లో ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ గతంలో ఒక ప్రైవేట్ స్కూల్లో యజమాని అని, ఇతను ఏ గురుకుల విద్యా సంస్థలలో పని చేసిన అనుభవం లేదన్నారు. కానీ అక్రమంగా ఎలాంటి ప్రకటనలు లేకుండా (జీవో ఆర్టీ నెంబర్,4459): ప్రైవేట్ ప్రిన్సిపాల్ గా నియమించారని అన్నారు. మైనారిటీ రెసిడెన్సి మైనార్టీ గురుకుల బాలుర 2 ప్రిన్సిపాల్ గతంలో గవర్నమెంట్ టీచర్ రిటైర్డ్ ని ప్రిన్సిపాల్ గా నియమించారని అన్నారు. కాబట్టి ప్రభుత్వంగురుకులాల్లో రెగ్యులర్ గా ఉన్న పిజిటి జూనియర్ లెక్చరర్ లకు ప్రిన్సిపాల్ గా అవకాశాలు ఇవ్వాలని కోరారు. దీనితోజిల్లాలో నిరుద్యోగులు నష్టపోతున్నారని, బీసీ గురుకుల ఆర్ సి ఓ కూడా మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాలపై పర్యవేక్షణ లేదని, వెంటనే అవుట్సోర్సింగ్, రిటర్మెంట్ అయిన వ్యక్తులను విధుల నుండి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు టికానంద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, పోన్న రమేష్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆసిఫ్, లు పాల్గొన్నారు.

# 2 వేల కోట్లతో ట్రైనింగ్ సెంటర్




హైదరాబాద్, జనవరి 2,ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి 'టాటా' టెక్నాలజీస్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో సుమారు రూ.2 వేల కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు డిసెంబరు 30న సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎంతో చర్చించారు. రాష్ట్ర యువతకు ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం టాటా టెక్నాలజీస్ సంస్థ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు అమలు చేసేందుకు టాటా టెక్నాలజీస్ అంగీకరించింది. దాదాపు లక్ష మంది విద్యార్థులు పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందేలా శిక్షణ అందించనుంది. టాటా సంస్థతో కలిసి ప్రభుత్వం పనిచేసేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెడతాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సాంకేతిక కోర్సులు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగం, ఉపాధితో పాటు సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన కోర్సులు తీసుకువస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ల్లో ప్రస్తుతం ఉన్న కోర్సుల స్థానంలో ఆధునిక పారిశ్రామిక అవసరాలతో పాటు ఉద్యోగం, ఉపాధి లభించేలా శిక్షణ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ ఐటీఐల్లో రూ.2000 కోట్లతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ సంస్థ ముందుకు వచ్చింది. 22 స్వల్పకాలిక, 5 దీర్ఘకాలిక కోర్సులకు ప్రణాళిక రూపొందించిన టాటా టెక్నాలజీస్.. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఐటీఐ కళాశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రతిపాదించింది. టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం చేసుకునేందుకు ఉన్నతాధికారుల తో కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించాం. యువతకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్, ఐవోటీ, ఆధునిక సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్, వీఆర్ అసిస్టెడ్ వెల్డింగ్, పెయింటింగ్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో నైపుణ్య శిక్షణను ప్రభుత్వ ఐటీఐల్లో టాటా సంస్థ అందిస్తుంది. వీటికి అవసరమైన యంత్రాలు, సాఫ్ట్‌వేర్‌తో పాటు ప్రతి ఐటీఐలో మాస్టర్ ట్రైనర్లను ఏర్పాటు చేస్తుంది. అయిదేళ్లపాటు ఈ ప్రాజెక్టును ఉచితంగా నిర్వహిస్తుంది. ఆధునిక సాంకేతిక వర్క్‌షాపులు, అత్యధిక డిమాండ్ కలిగిన తయారీ రంగంలో ఉపాధి కల్పించేందుకు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా 22 కొత్త స్వల్పకాలిక, అయిదు దీర్ఘకాలిక కోర్సులను ఈ ప్రాజెక్టులో టాటా అందించనుంది. ఒప్పందం కోసం ఇప్పటికే కార్మిక శాఖ టాటా సంస్థతో చర్చలు జరుపుతోంది' అని సీఎం తెలిపారు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలిలి



మధిర జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో లిపదో వార్డులో గ్రామ సభను చైర్ పర్సన్ లతతో కలిసి ప్రారంభించిన మల్లాది వాసులిపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని పదో వార్డు కౌన్సిలర్ మల్లాది వాసు కోరారు. ఈరోజు పదో వార్డులో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభను చైర్ పర్సన్ మొండితోక లతతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది వాసు మాట్లాడుతూ అర్హులైన పేదలందరూ ఐదు గ్యారెంటీ పథకాల కోసం అధికారులు అందించిన ఒకే ఒక్క దరఖాస్తు ద్వారా దరఖాస్తు చేసుకొని రసీదు పొందాలన్నారు. అనంతరం మల్లాది వాసు స్వయంగా దరఖాస్తులు పూర్తి చేయటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంబటి రమాదేవి పాల్గొన్నారు.











**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315












# కాళేశ్వరంలో కలకలం....

కరీంనగర్, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కాళేశ్వరం కలకలం రేపుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు బండారాన్ని బయట పెట్టడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తోంది. దీంతో ఈ వ్యవహారంలో భాగస్వాములైన కీలక కాంట్రాక్టర్లు, అధికారుల గుండెల్లో అజలడి మొదలైంది. లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, ప్రాజెక్టు డిజైన్‌లో లోపాల వల్ల, నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టుకు మున్ముందుకూడా ఎన్నో సమస్యలు ఎదురుకానున్నాయని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఆరోపిస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇది ఒక ప్రధాన అంశం కావడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పలువురు కీలక మంత్రులు ఈ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద డిసెంబర్ 29 శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు కీలక మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు.. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను మరోసారి బహిరంగంగా ఎత్తిచూపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు చేసిన వ్యాఖ్యలు చూస్తే.. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కింగ్‌పిన్‌గా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే పంప్‌సెట్లను స్థానికంగా అసెంబుల్ చేయించి, నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున వసూలు చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టించాయి.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపణలకు తోడు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరో బాంబు పేల్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్ గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు మునుగిపోయి, మొత్తం 17 మోటార్లు దెబ్బతిని, ఇందులో ఆరు మోటార్లు పూర్తిగా నాశనం కాగా? వీటి మరమ్మతుకు కావాల్సిన 12 వందల కోట్ల రూపాయల ఖర్చును ఈ పంప్‌హౌస్ నిర్మించిన కాంట్రాక్టరే భరిస్తారని, 'డిఫెక్ట్ లయబిలిటీ'లో భాగంగా, ఈ బాధ్యత కాంట్రాక్ట ర్‌దేనని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటనకు విరుద్ధంగా, పంప్‌హౌస్ రిపేర్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్ దరఖాస్తు చేశారని, ఇది పెండింగ్‌లో ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సముద్ర మట్టానికి 126 మీటర్ల ఎగువన



పంప్‌హౌస్ నిర్మించాల్సివుండగా, 110 మీటర్ల ఎగువన మాత్రమే పంప్‌హౌస్ నిర్మించారని కూడా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రస్తావించారు. అంటే? దాదాపు 50 అడుగుల తక్కువ ఎత్తులో పంప్‌హౌస్ నిర్మించారు. దీంతో అసలు ప్రాజెక్ట్ డిజైన్ విషయంలో లోటుపాట్లు జరిగాయా అనే అంశంపై చర్చ మళ్లీ మొదలైంది.ఈ సందర్భంగా గుర్తించుకోవాల్సిన ముఖ్య అంశం ఏంటంటే? దాదాపు లక్ష కోట్ల రూపాయల వ్యయమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి? ఇప్పుడు వార్తల్లోకి వచ్చిన మూడు బ్యారేజీల నిర్మాణ ఖర్చు దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మొత్తం ప్రాజెక్టు వ్యయంలో, బ్యారేజీల కాంపోనెంట్ పది శాతానికి లోపే ఉంది. అంటే ప్రాజెక్టు వ్యయంలో సింహభాగం ఖర్చయింది ఇతర ప్యాకేజీల మీదే.. అవి కూడా కాంట్రాక్టర్‌కు బాగా లాభదాయకమైన ప్యాకేజీలే అని మంత్రులు అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో పలు కీలక అంశాలపై విచారణకు రంగం సిద్ధమవుతోంది.

**అవి ఏంటంటే..**

1. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు డిటైల్డ్ డిజైనింగ్, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిందా? లేదా? కింగ్‌పిన్ కాంట్రాక్టర్ కనుసన్నల్లో జరిగిందా?
2. ప్రాజెక్టు కాంట్రాక్టు మొత్తాన్ని వివిధ ప్యాకేజీలుగా విభజించడం వెనుక కీలకపాత్ర పోషించింది ఎవరు?
3. ప్రాజెక్టులో విలువైన, అత్యంత లాభదాయకమైన ప్యాకేజీలను కింగ్‌పిన్ కాంట్రాక్టర్ దక్కించుకున్నారా?
4. వివిధ ప్యాకేజీల టెండర్ల నిబంధనలను తనకు అనుకూలంగా రూపొందించడంలో కింగ్‌పిన్ కాంట్రాక్టర్ కీలకపాత్ర పోషించారా?
5. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించినట్లు? వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే అసెంబుల్డ్ పంప్‌సెట్స్‌కు నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున సొమ్ము చేసుకున్నారా? ఇందులో ఎవరి వాటా ఎంత?
6. డిఫెక్టు లయబిలిటీలో భాగంగా రిపేరు చేయాల్సిన బాధ్యత ఉన్న కాంట్రాక్టర్? మరి ఆ బిల్లులను ప్రభుత్వానికి ఎందుకు సమర్పించారు? ఇందులో ఎన్ని బిల్లులు ప్రభుత్వం చెల్లించింది?
7. నిర్మించాల్సిన దానికంటే 50 అడుగుల దిగువన పంప్‌హౌస్‌లను డిజైన్ చేసిన పాపం ఎవరిది? కాసులకు కక్కుర్తిపడి ఇలా చేశారా? లేదా? ఇంజనీరింగ్ నైపుణ్యం లేకుండానే డిజైన్ చేశారా?

ఈ అంశాలన్నింటిలో నిజానిజాలు బయటపడాలంటే? కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిన నేపథ్యంలో? ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా సీబీఐని సీరియస్ ఫ్రాడ్స్ ఇన్వెస్టిగేషన్ సంస్థనూ ఆదేశించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ ఇంకా పెండింగ్‌లోనే ఉంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల కాలంలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (అంఉ) కార్యాలయం కూడా విస్తృతంగా అధ్యయనం చేసి, ఒక నివేదికను తయారు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగ్ నివేదికలో మరిన్ని వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ పరిణామాలన్నీ కింగ్‌పిన్ కాంట్రాక్టర్‌లో ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో చేపట్టిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్టుల్లో రింగ్‌మాస్టర్ పాత్ర పోషించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ కింగ్‌పిన్ కాంట్రాక్టర్? గత అసెంబ్లీ ఎన్నిక లకు ముందే? రాగల మార్పును పసిగట్టారు. అంతేకాదు? అధికార మార్పిడితో రాగల ఇతర మార్పులను దృష్టిలో ఉంచుకుని, ముందుజాగ్రత్త చర్యగా కొందరిని ప్రసన్నం చేసుకునే పనిని కూడా ఎన్నికలకు ముందే నిర్వర్తించారు.అయితే.. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు, ఆయన మంత్రివర్గం లోని పలువురు కీలక మంత్రులు బలంగా నమ్ముతు న్నారు. కాళేశ్వరంపై న్యాయవిచారణ జరిపిచనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే స్వయంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి తోపాటు కీలక మంత్రులు అందరికీ ఈ విషయంపై మంచి "పట్టు" ఉండటమే కాక, ఈ వ్యవహారంలో నిజం నిగ్గు తేల్చాలన్న పట్టుదల కూడా ఉంది. దీనికితోడు, ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ కూడా పెండింగ్‌లో ఉంది. ఇదంతా సీరియస్‌గా జరిగితే మాత్రం? కింగ్‌పిన్ కాంట్రాక్టర్‌కు కష్టకాలం రాకమానదు.!

# నల్గోండ ఎంపీ స్థానానికి పైరవీలు


నల్గోండ, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి: నల్గొండ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్ లో పైరవీలు మొదలయ్యాయి. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డికి టికెట్ విషయంలో అధిష్టానం నుంచి కొంత స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది.నల్గొండ లోక్ సభాస్థానానికి జరుగనున్న ఎన్నికల ముచ్చట్లు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో ఊపందుకున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో రెండు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాల నుంచి మొన్నటి వరకు కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించింది. ఆ పార్టీ నుంచి 2019 ఎన్నికల్లో ఎంపీలుగా విజయం సాధించిన ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించి కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. దీంతో వారిద్దరూ తమ ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. ఈ జిల్లాలోని రెండు ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ ఇప్పటి వరకు ఒకే ఒక్కసారి భువనగిరి ఎంపీ సీటు నుంచి 2014 ఎన్నికల్లో విజయం సాధించి ంది. గత 2019 ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసినా అపజయమే మిగిలింది. దీంతో ఈసారి జరుగనున్న ఎన్నికల్లో విజయంపై కన్నేసింది.నల్గొండ ఎంపీ స్థానం నుంచి ఈసారి పోటీకి ఎవరు దిగుతారు? ఎవరిని టికెట్ వరిస్తుంది? అన్న అంశాలు ఇప్పుడు బీఆర్ఎస్ లో జోరుగా సాగుతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో ఈ జిల్లాలో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను కేవలం ఒక్క స్థానం (సూర్యాపేట) లో మాత్రమే విజయం సాధించింది. నల్గొండ పార్లమెంటు సీటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ చేతిలో ఉంది కేవలం సూర్యాపేట మాత్రమే. మిగిలిన కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గాలు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. దీంతో ఈసారి నల్గొండ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయడమే బీఆర్ఎస్ కు సవాలుగా మారింది. అయితే, శాసన సభ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు మధ్య వ్యత్యాసం ఉంటుందని ఎమ్మెల్యేలు లేకున్నా గత లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ గెలిచిన ఉదంతాలను ఉదహరిస్తు న్నారు. దీంతో ఈసారి ఎంపీగా పోటీ చేయాలని, విజయం సాధించాలన్న అంచనాతో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ప్రస్తుతం పార్టీ వర్గాల్లో ప్రధానంగా ప్రచారంలో ఉన్న ఒకే ఒక పేరు వినిపిస్తోంది. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి పేరు వినిపిస్తోంది.శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన రాజకీయ వారసునిగా తన కుమారుడు అమిత్ రెడ్డి రాజకీయ అరంగేట్రానికి చానాళ్లుగా ప్రణాళికలు వేస్తున్నారు. గత శాసన సభ ఎన్నికల సమయంలోనూ ఆయన తన తనయుడికి మునుగోడు టికెట్ కోసం ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేలు అందరికీ టికెట్లు ఇవ్వడంతో అవకాశం దక్కలేదు. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అమిత్ రెడ్డికి పరిచయాలు పెరిగేందుకు దాదాపు రెండేళ్లకు పైగా తమ ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లోకి పంపించారు. శాసన సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి తన తనయుడిని వెంట తీసుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిసి వచ్చారు. ఈ సందర్భంగానే అటు అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమిత్ కు నల్గొండ ఎంపీ టికెట్ విషయంలో కొంత స్పష్టత ఇచ్చి పనిచేసుకోమని సూచించారని తెలుస్తోంది. ఈ కారణంగానే డిసెంబరు 31వ తేదీన గుత్తా అమిత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి నెలాఖరుకల్లా లోక్ సభ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల ను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని భావిస్తూ క్షేత్రస్థాయిలో అప్పుడే ఏర్పాట్లు చేసుకుం టున్నారని చెబుతున్నారు. మరో వైపు ఇంకొందరు నాయకులు సైతం నల్గొండ ఎంపీ టికెట్ పై ఆశలు పెట్టుకుని అధినా యకత్వా న్ని కలిసి హామీ పొందే పనిలో ఉన్నారని తెలుస్తోంది.

# రేవంత్ ను కలవరపెడుతున్న పార్లమెంట్ ఎన్నికలు



హైదరాబాద్, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలో రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్‌పై పార్టీలు కన్నేశాయి. అయితే రానున్న సార్వత్రిక ఎన్నికలు సీఎం రేవంత్‌రెడ్డికి పరీక్షగా మారనున్నాయా..? మోదీ మానియాలో బీజేపీ దూకుడు అడ్డుకోవడం రేవంత్‌కు సవాల్‌గా మారనుందా..? అసెంబ్లీ ఎన్నికల ఓటమికి రివేంజ్ కోసం ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్‌కు.. రేవంత్ ఎలా చెక్ పెట్టనున్నారు.. ఇప్పుడిదే తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణలో కొత్త సర్కార్ కొలువుదీరి? 20 రోజులు దాటింది. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూనే.. అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టాలెక్కించేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ సమయంలో త్వరలో రానున్న పార్లమెంట్ పరీక్షలు సవాల్‌గా మారాయి. అసెంబ్లీ గెలుపుతో జోష్‌లో ఉన్న రేవంత్ రెడ్డికి.. లోక్‌సభ ఎన్నికల్లో గట్టెక్కడం కత్తిమీద సవాల్‌గా మారింది.దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈసారి కాస్త ముందుగానే షెడ్యూల్ వస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అయితే షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగినా.. మార్చిలో షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఇందుకోసం ఓవైపు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టేందుకు బీజేపీ దూకుడు పెంచింది. దేశంలో మోదీ మానియాతో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తోంది. తాజాగా తెలంగాణలో పర్యటించిన అమిత్ షా.. రాష్ట్ర బీజేపీ నేతలకు 10 సీట్లు గెలవాల్సిందేనని టార్గెట్ ఫిక్స్ చేశారు. హైకమాండ్ టార్గెట్ కోసం ఛేదించడం కోసం ఇప్పటికే తెలంగాణ కమలదళం ముందుకెళ్తోంది.ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్.. సార్వత్రిక ఎన్నికల్లో పూర్వవైభవం చాటుకునేందుకు తహతహలాడుతోంది. ఇప్పటికే గులాబీ బాస్ కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గెలుపు కోసం సమీక్షలు జరుపుతూ.. గెలుపు గుర్రాలను వెతికే పనిలో ఉన్నారు.మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టగా? కాంగ్రెస్ మాత్రం ప్రస్తుతం పాలనపై దృష్టి సారించింది. తెలంగాణలో కొత్తగా అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ? ఇంకా పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ కూడా జరగలేదు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసిందని ఆరోపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది.ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలన ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డికి పార్లమెంట్ ఎన్నికలు సవాల్ విసరడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్‌కే కాదు.. రేవంత్‌రెడ్డికి రాజకీయంగా పరీక్షగా మారాయి. ఈ ఎన్నికల్లో గెలిస్తే కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణలో తిరుగులేని నేతగా రేవంత్‌రెడ్డి నిలుస్తారు. లేదంటే సొంత పార్టీ నుంచే రేవంత్ ఊహించని విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న చర్చ జరుగుతోంది.పార్లమెంట్ ఎన్నికల నాటికి రేవంత్ ఇచ్చిన హామీలు పట్టాలెక్కితేనే.. కాంగ్రెస్‌కు ప్లస్ అవుతుంది. ఆరు గ్యారంటీల అమలుకు రేవంత్ సర్కార్ వంద రోజులను టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ లెక్కన మార్చి రెండో వారంలో రేవంత్ వంద రోజుల పాలన పూర్తి అవుతుంది. దీంతో ఆరు గ్యారంటీలు అన్నీ క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కానప్పటికి గ్రౌండ్‌లో శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల్లో ఉండటంతో.. ఆరు గ్యారంటీలకు నిధులు ఎలా సమకూర్చుకుంటుంది? వాటిని ప్రజల వద్దకు ఎలా చేర్చాలన్నది కాంగ్రెస్ సర్కార్‌ను కలవరపెడుతోంది. వాటిలో మహలక్ష్మిలో ప్రతి పేద మహిళలకు 2 వేల 500 నగదు, రైతు భరోసా, రైతు రుణమాఫీ ఏక కాలంలో చెల్లించడం.. రేవంత్ సర్కార్‌కు పెద్ద భారంగా కానుంది.మొత్తంమ్మీద అధికారంలో వచ్చామన్న సంతోషం ఓవైపు.. త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల భయం మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిని కలవరపెడుతున్నాయి. గతంలో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచిన రేవంత్‌కు పార్లమెంట్ ఎన్నికలు కలిసొచ్చి.. సీఎం వరకు నడిపించాయి. ఇప్పుడు అదే పార్లమెంట్ ఎన్నికలు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌కు ఎలాంటి ఫలితాలను కట్టబెడతాయో చూడాలి.

# 64 వేలకు చేరిన బంగారం



ముంబై, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి: గత ఏడాది చివరిలో, అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా పెరిగిన గోల్డ్ రేటు అదే స్థాయిలో స్థిరపడేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,072 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వెండి రేటులోనూ ఎలాంటి మార్పు లేదు.హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ? 58,550 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ? 63,870 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ? 47,900 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో ? 80,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

# కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మేడిపల్లి, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి)కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్థానిక కార్పొరేటర్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, చేతన హరీశ్, నాయకులు గంధం నాగేశ్వరావు, సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 59తో అడ్డగోలు దందా

హైదరాబాద్, జనవరి 2,ప్రజా పాలన ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి నేతల భూకబ్జాలపై యాక్షన్ షురూ అయింది. జిల్లాలో రంగం లోకి ఆఫీసర్లు దిగారని, కూల్చివే తలు ప్రారంభించారని, ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్ పై కేసు నమోదు చేశారని, సూర్యాపేటలో 14 మంది గులాబీ నేతల కబ్జాలపై విచారణకు ఆదేశించారని, నిర్మల్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఇదే వ్యవహారం కొనసాగుతోందని.. ప్రభుత్వం మారిపోయిన నేపథ్యంలో ప్రజల నుంచి అధికారులకు ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. వాస్తవానికి అంతకంటే రెండు రోజుల ముందే ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఓ మహిళ కార్పొరేటర్ గొల్లగూడెంలోని మమత ఆసుపత్రి రోడ్డులో 415 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడం.. దానిని క్రమబద్ధీకరించుకునేందుకు జీవో 59ని అడ్డం పెట్టుకోవడం.. దానికోసం ప్రభుత్వ అధికారులకు తప్పుడు వివరాలు అందజేయడం.. వంటి విషయాలు వెలుగులోకి రావడంతో ఒక్కసారిగా ఈ జీవో 59 వెనుక ఉన్న మతలబేమిటో చూడాలని ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులకు దిమ్మతిరిగే వాస్తవాలు కనిపిస్తున్నాయికెసిఆర్ ప్రభుత్వ హయాంలో జీవో 59ని ఆగమేఘాల మీద తెరపైకి తీసుకొచ్చారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోవడంతో సరికొత్త ఆదాయం మార్గానికి అప్పట్లో రంగం సిద్ధం చేశారు. దాని కోసం జీవో 59 ని ప్రవేశపెట్టారు. దీని ప్రకారం సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారికి మార్కెట్ రేటు కంటే తక్కువ ఫీజు చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. కానీ ఈ జీవో 59లో విధానాలు చాలావరకు లోపభూయిష్టంగా ఉండడంతో గులాబీ నేతలు అడ్డగోలుగా పందేరానికి తెర తీశారు. ఎలాగూ అధికారులు కూడా తమ అడుగులకు మడుగులు వత్తేవారు కావడంతో ఎక్కడికక్కడ స్థలాలను ఆక్రమించుకున్నారు. తర్వాత క్రమబద్ధీకరించుకున్నారు. అయితే ఈ క్రమబద్ధీకరణకు సంబంధించి అడ్డగోలుగా నిబంధనలను అతిక్రమించడంతో.. ఇప్పుడు ఆ విషయాలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి.ఉదాహరణకు ఖమ్మం జిల్లా చూసుకుంటే ఈ జిల్లాకు చెందిన అప్పటి మంత్రి అనుచరులు అడ్డగోలుగా భూ దందాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ మంత్రి హయాంలో అధికార పార్టీ నగర అధ్యక్షుడు తన సతీమణిని కార్పొరేటర్ గా గెలిపించుకున్నాడు. ఆ తర్వాత భూ దందాలకు తెరలేపాడని.. అడ్డగోలుగా భూములు ఆక్రమించుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. పైగా అప్పటి మంత్రి సహకారంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు అనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇందులో భాగంగా ఖరీదైన ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలను తన భార్య పేరుతో క్రమ బద్ధీకరించుకున్నాడని.. దీనికోసం ఖమ్మం మున్సిపల్ అధికారులకు కూడా తప్పుడు వివరాలు సమర్పించాడని ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో అసలు విషయాలు వెలుగు చూశాయి. ఫలితంగా అతని భార్య పేరు మీద చేసిన రిజిస్ట్రేషన్ కూడా ఖమ్మం జిల్లా కలెక్టర్ రద్దు చేశారు.. ప్రస్తుతం ఇలాంటి వ్యవహారాలపై విచారణ కొనసాగుతోందిఇక ఈ జీవో 59కి సంబంధించి గతంలో జరిపిన రిజిస్ట్రేషన్ లను తన వద్దకు తీసుకురావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా అధికారులను ఆదేశించారు. ఏమాత్రం వివరాలు లేకున్నా కూడా రెండవ మాటకు తావు లేకుండా ఆ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. కాగా కేసీఆర్ ప్రభుత్వం జీవో 59ని పేదల కోసం తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది. క్షేత్ర స్థాయిలో పూర్తిగా లబ్ధి పొందింది మాత్రం భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు మాత్రమే.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జీవో 59 సంబంధించిన భూ కేటాయింపులను నిశితంగా పరిశీలిస్తోంది. ఇందులో అవకతవకలు ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూల్చేస్తుంది. ముఖ్యమంత్రి నుంచి కూడా స్పష్టమైన ఆదేశాలు రావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో చాలా వేగంగా అడుగులు వేస్తున్నారు. అయితే రాష్ట్రం మొత్తం ఈ జీవో 59ని అడ్డం పెట్టుకొని అప్పటి అధికార భారత రాష్ట్ర సమితి నాయకులు అడ్డగోలుగా దందాలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు అధికారులకు కూడా అదే స్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయి.

## సూపర్ లగ్జరీ ఆర్టిసి బస్సు టైర్లలో మంటలు

### డ్రైవర్ అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం

కరీంనగర్ ప్రజాపాలన ప్రతినిధి: చొప్పదండి ని యోజకవర్గం గంగాధర మండలం వెంకటయ్య పల్లి ఇస్లాంపూర్ గ్రామాల మధ్య సూపర్ లగ్జరీ ఆర్టిసి బస్సు వెనక చక్రాల బ్రేక్ లైనర్ల సమస్య వల్ల మంటలు చెలరేగాయి. కోరుట్ల డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ వెళ్లి తిరిగి కోరుట్ల కి వెళుతుండగా ఇస్లాంపూర్ గ్రామం వద్దకు రాగానే వెనక చక్రాలలో పొగలు మంటలు రావడం గమనించిన డ్రైవర్ రవి వెంటనే బస్సును నిలిపివేసాడు. బస్సులోని ప్రయాణికులను అప్రమత్తం చేసి దింపేశారు. బస్సులో ఉన్న మినరల్ వాటర్ బాటిల్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు. నే విషయాన్ని ఫైర్ సిబ్బందికి తెలపడంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటల్ని ఆర్పివేశారు. డ్రైవర్ రవి అప్రమత్తత వల్ల ప్రాణాపాయం తప్పిందని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న కొడిమ్యాల పోలీసులు గంగాధర పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ సిబ్బంది ఘటనా స్థలం నుంచి బస్సును తరలించారు

## కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కా లనీ వాసులు



వేండి వల్లి, జనవరి 2 (ప్రజాపా లన ప్రతినిధి)బోడుప్పల్:ఉప్పల్ మున్సి పల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డిని డివిజన్లోని క్రాంతి కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కృ ష్ణ,తిరు మలేష్,యాదగిరి,కళ్యాణ్,వియా య్,మల్లారెడ్డి,నర్సింహ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 100 పదవులు..1000 మంది ఆశావహులు



హైదరాబాద్, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తుంది.. అయితే ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడ్డ వారు.. నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు.. త్వరలోనే నామినేటెట్ పోస్టులు భర్తీ చేస్తారన్న సమాచారంతో నేతల మధ్య పలు పోస్టుల కోసం రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. గతంలో టికెట్ త్యాగాలు చేసిన వారు, పార్టీ కోసం కుటుంబాన్ని వదిలి పనిచేసిన వారు నామినేటెడ్ పోస్ట్ ల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. గతంలో వారికి హామీ ఇవ్వడంతో .. ప్రస్తుతం ఆ పోస్టుల భర్తీ ఎప్పుడుంటుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఎన్నికల సమయంలో చాలామంది నేతలు టికెట్ ఆశించారు.. సామాజిక సమీకరణాల నేపథ్యంలో సీనియర్ నేతలకు సైతం టికెట్లు రాలేదు. ఏ ఒక్క ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కి కూడా టికెట్ కేటాయించలేదు. దాదాపు 1,000 కి పైగా నేతలు టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్న? ముఖ్య నేతలకు కూడా టికెట్ రాకపోవడంతో గతంలో వారికి ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో అందరి దృష్టి నామినేటెడ్ పోస్టులపైనే పడింది. నామినేటెడ్ పోస్టుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.. మరోవైపు గతంలో ఎంపీలుగా పని చేసిన వారు ఇతర ముఖ్యనేతలంతా ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవుల్లో ఉన్నారు. కావున చాలావరకు ముఖ్యనేతలకు వచ్చే లోకసభ ఎన్నికలకు కొత్తవారికి అవకాశం రానుంది. మరోవైపు ఎమ్మెల్సీలుగా కూడా చాలామందికి అవకాశం రాబోతుంది. వీటితోపాటు దాదాపు 100 మందికి పైగా నేతలు కార్పొరేషన్ చైర్మన్ ల కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని రోజుల క్రితం 54 కార్పొరేషన్ చైర్మన్ల పదవులను రద్దు చేస్తూ జీవో జారీ చేశారు. అయితే కొత్త రిక్రూట్‌మెంట్లు త్వరలోనే ఉండబోతున్నాయని వార్తలు వస్తుండటంతో చాలామంది నేతలు ఢిల్లీ స్థాయిలో లాబియింగ్ చేస్తున్నారు. ముఖ్య కార్పొరేషన్లైన ఆగ్రో ఇండస్ట్రీస్, రైతుబంధు సమితి, మార్క్ఫెడ్, కోఆపరేటివ్ సొసైటీ, ఫిషరీస్ సొసైటీ, డైరీ డెవలప్మెంట్, సివిల్ సప్లై కార్పొరేషన్, మీడియా అకాడమీ, పవర్, టెక్స్టైల్స్, వర్క్ బోర్డ్ , బేవరేజస్ కార్పొరేషన్ తదితర కీలక నామినేటెడ్ పోస్టులను ఆశిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించి భంగపడ్డ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ లో కీలక నేతలుగా ఉన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు బల్మూరి వెంకట్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం, ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయి, ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మైనార్టీ సెల్ చైర్మన్ తో పాటు వివిధ నియోజకవర్గాల్లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు ఇలా దాదాపు 100 మందికి పైగా నేతలు సైతం కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఆశిస్తున్నారు.నామినేటెడ్ పదవులు ఆశించినటువంటి నేతలు చాలావరకు గత ఎన్నికల్లో కష్టపడిన వారే.. అయితే, మరో మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో అక్కడ కష్టపడి పనిచేసిన వారి పర్ఫామెన్స్ ఆధారంగానే పోస్టుల భర్తీ ఉండనుందని సమాచారం.. అయితే, అక్కడి సమాజిక పరిస్థితుల ఆధారంగా.. పార్లమెంటు ఎన్నికల తర్వాత.. లేదా.. ముందుగానే కార్పొరేషన్ చైర్మన్ల నియామకం జరుగుతుందని.. గాంధీభవన్ లో జోరుగా చర్చ జరుగుతోంది.

# మెగా డీఎస్సీ అడుగులు

హైదరాబాద్, జనవరి 2,ప్రజా పాలన ప్రతినిధి: మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 'మెగా డీఎస్సీ' నిర్వహణపై విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఈ సారి డీఎస్సీ నిర్వహణ సజావుగా జరిగేలా న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందు కుసాగాలని అధికారులు భావి స్తున్నారు. గత ప్రభుత్వం మొత్తం 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేయగా.. ఇందులో స్కూల్ అసిస్టెంట్ 1,739, భాషా పండిట్లు 611, వ్యాయామ ఉపాధ్యాయులు 164, సెకండరీ గ్రేడ్ టీచర్ 2,575 పోస్టులను ఖాళీలుగా చూపారు. గతేడాది ఆగస్టు వరకు ఆ పోస్టులు లెక్కతేలాయి. టెట్ ఉత్తీర్ణులైన వారికే పదోన్నతులు కల్పించాలనే నిబంధన దృష్ట్యా ఇప్పటికే ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయి ఉంది. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించి పదోన్నతులు ఇవ్వడం ద్వారా మరో 9 వేల వరకు ఖాళీలు తేలే వీలుంది. వీటన్నిటినీ డీఎస్సీలో చేర్చాలని అధికారులు తెలిపారు. వచ్చే మార్చి నుంచి ఉపాధ్యాయుల పదవీ విరమణలో ఖాళీ అయ్యే పోస్టులనూ కలపాల్సి ఉంటుంది. ఈ లెక్కన 19 వేల నుంచి 20 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయాల్సి ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు.డీఎస్సీ నిర్వహణకు అవసరమైన కసరత్తు వారం నుంచి 15 రోజుల్లో పూర్తిచేసి సీఎంకు నివేదించాలని విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. నివేదిక అందిన తర్వాత మరోసారి ముఖ్యమంత్రితో సమావేశమయ్యాక డీఎస్సీ నిర్వహణ తేదీలపై స్పష్టత వచ్చే వీలుంది. ముందుగా ఉపాధ్యాయ పదోన్నతుల కోసం టెట్‌ని విధిగా నిర్వహించాల్సి



ఉంటుంది. టెట్ నిర్వహణలో జాప్యం ఉంటే పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను ముందే గుర్తించి, వాటినీ కలిపి డీఎస్సీ నిర్వహించే అవకాశాన్ని అధికారులు పరిశీలి స్తున్నారు.గత సెప్టెంబరులో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు 1.72 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి వారి సంఖ్య మరింత పెరిగే వీలుంది. ఫిబ్రవరి లేదా మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుంది. ఆ లోగా డీఎస్సీ నిర్వహించాలంటే అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని... ఎలాంటి ఆటంకాలు లేకుండా న్యాయపరమైన సలహాలు తీసుకోవాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొనసాగించి... పోస్టులు, గడువు పెంచి కొనసాగించే అవకాశాన్నీ అధికారులు పరిశీలిస్తున్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉందని గత జులైలో మంత్రివర్గ ఉపసంఘానికి విద్యాశాఖ ఆయా గణాంకాలు సమర్పించింది. అందుకు భిన్నంగా 5,089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో 4,281 పోస్టులకు కోత పడినట్లయింది. మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1,22,386 కాగా.. ప్రస్తుతం 1,03,343 మంది పనిచేస్తున్నారు. అంటే 19,043 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో స్కూల్ అసిస్టెంట్‌లో 70 శాతం, హెడ్‌మాస్టర్ పోస్టులను పదోన్న తుల ద్వారానే భర్తీ చేయాల్సి ఉంటుం ది.నోటిఫికేషన్ సమయం లోనే పదోన్నతుల ద్వారా 1947 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 2162 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరో 5,870 స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు కలిపి మొత్తం 9,979 భర్తీ చేస్తామని సర్కారు స్పష్టంచేసింది. నోటిఫికేషన్ పోస్టులతో వీటిని కలిపినా మొత్తం 15,068 అవుతాయి. అంటే 3,975 ఖాళీలకు గండిపడింది. విద్యాశాఖ ప్రతిపాదించిన 9,370తోపాటు గత అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వ డం వల్ల మరో 450 ఖాళీలు అదనంగా వస్తాయని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన 9,820 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 5,089 పోస్టులతో విడుదలైన గత డీఎస్సీ నోటిఫికేషన్‌కు మొత్తం 1.77 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా నియామక పరీక్షలు ఆగిపోయాయి. అయితే పాత నోటిఫికేషన్ రద్దు చేయకుండా.. పోస్టులను పెంచి, అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. వచ్చే ఏడాది జూన్‌లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేనాటికి ఉపాధ్యాయ ఖాళీల భర్తీ పూర్తయితే విద్యార్థులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయ పదోన్నతులు పూర్తయితే మరో 8,500 వరకు ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ అంచనా వేస్తోంది. అయితే కోర్టు కేసులతో ఆగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులకు, డీఎస్సీకి ముడిపెడితే నియామకాలు మరింత ఆలస్యంకావచ్చు.

## చెరువులో దూసుకుపోయిన ఆటో

వికారాబాద్ ప్రజాపాలన ప్రతినిధిః ఆటో అదుపు తప్పి చెరువులో దూసుకెళ్లి ప్రయాణికులు నీటా మునిగి ఒక బాలుని పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ సమీపంలో చోటుచేసుకుంది . వివరాల్లోకెళ్తే. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ సమీపంలోని భూకైలాస్ దేవస్థానాన్ని దర్శించుకొని తిరిగి వస్తున్న క్రమంలో ఆటో అదుపుతప్పి చెరువులో దూసుకెళ్లింది. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు నీట మునిగడంతో అందులో ఉన్న ఓ బాలుని పరిస్థితి ఆందోళనకరంగా మారింది దీంతో బాలుని మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా దోమ మండలం రాకొండ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ 10 మంది తన కుటుంబ బంధువులతో కలిసి దోమ నుండి తాండూర్ పట్టణ సమీపంలో ఉన్న భూకైలాస్ దేవస్థానాన్ని బయలుదేరారు భూకైలాస్ దర్శనం అనంతరం సాయంత్రం వేళ తిరుగు ప్రయాణంలో మల్రెడ్డిపల్లి చెరువు కట్ట పై ప్రయాణిస్తుండగా ఆటో అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారందరూ నీట మునిగారు. గమనించిన మల్లేటిపల్లి స్థానిక ప్రజలు నీట మునిగిన వారిని బయటికి లాగారు. నీట మునిగిన వారిలో శ్రీనివాస్ డ్రైవర్ కొడుకు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం బాలుని హైదరాబాద్ కు తరలించారు. ఇట్టి విషయంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## కొత్త ఏడాది..విందు రాజకీయాలు

కాకినాడ, జనవరి 2ప్రజాపాలన ప్రతినిధి: న్యూ ఇయర్ వేళ ఏపీలో విందు రాజకీయాలు.. గుప్పుమన్నాయి. అధికార వైసీపీ నుంచి టికెట్ ఆశిస్తున్న నేతలు.. సన్నిహితులు, మద్దతుదారులు, క్యాడర్‌తో ఆత్మీయ సమావేశాలు, విందులు ఏర్పాటు చేశారు. తమ బలాన్ని అధిష్ఠానానికి చూపించే ప్రయత్నం చేశారు. కొత్త ఏడాది తొలిరోజు కిర్లంపూడి రాజకీయాలు ఆసక్తి రేపాయి. ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరబోతున్నారని కొద్దిరోజులుగా ప్రచారం సాగుతోంది. దీనికి కొనసాగింపుగా ముద్రగడ పద్మనాభం ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ ఆత్మీయ కలయికకు.. ముద్రగడ అభిమానులు, అనుచరులు, కాపు నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆత్మీయ కలయికకు వచ్చిన వారిని.. ముద్రగడతోపాటు ఆయన తనయుడు ఆప్యాయంగా పలకరించారు.గత ఏడాది ముద్రగడ పద్మనాభం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీంతో ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరతారంటూ ఊహాగానాలు వినిపించాయి. దాంతో పాటు సీఎం వైఎస్ జగన్‌ను పలు అంశాల్లో అభినందిస్తూ ముద్రగడ పలు లేఖలు రాశారు. దీంతో ఇక ముద్రగడ వైసీపీలోకి రీ ఎంట్రీ ఇవ్వడం ఖాయమనే ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో అనుచరులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక ఆ ప్రచారానికి బలం చేకూరుస్తోంది. మరోవైపు ముద్రగడ కుటుంబం నుండి ఎవరు పోటీ చేసిన గెలిపించి తీరుతామంటున్నారు..ఆయన అనుచరులు.మరోవైపు ప్రత్తిపాడు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కూడా.. న్యూ ఇయర్ వేళ అనుచరులు, ఆత్మీయులతో విందు భేటీ నిర్వహించారు. ప్రస్తుత ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ వ్యవహారంపై అధిష్ఠానానికి అనేక ఫిర్యాదులు వెళ్లాయని..తనకు టికెట్ కేటాయిస్తే గెలిచి తీరుతానంటున్నారు వరుపుల సుబ్బారావు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టికెట్ల కేటాయింపును ముమ్మరం చేసింది వైసీపీ అధిష్ఠానం. ఈ క్రమంలో పలువురు ఆశావహులు..

తమ బలాన్ని, బలగాన్ని చూపించుకునేందుకు పోటాపోటీగా ఆత్మీయ సమావేశాలు, విందు రాజకీయాలు ఏర్పాటు చేస్తున్నారు. మరి వీటిని అధిష్ఠానం ఎంతవరకూ పరిగణనలోకి తీసుకుంటుందో చూడాలి.

